

ధర్మంచండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు మర్యాదపూర్వక భేటీ

-అమరావతి,నవంబర్ 11 (వార్తాప్రభ) :

సంపుటి : 23 | సంచిక : 225 | ది. 12-11-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

పదికాలాలు నిలిచేలా కోర్టు భవనాల నిర్మాణం జరగాలి

- న్యాయవాదులు కమిటీగా ఏర్పడి భవనాల నిర్మాణంపై బాధ్యత తీసుకోవాలి
- బార్ అసోసియేషన్ ఐక్యత, పట్టుదల, సంకల్పం వల్లే నూతన కోర్టు భవనాల మంజూరు
- సకాలంలో భవనాల నిర్మాణం పూర్తయ్యేలా శ్రద్ధ వహించాలి
- నిర్మాణం పూర్తయ్యాక జాగ్రత్తగా పరిరక్షించుకోవాలి
- యువ న్యాయవాదులే భవనాల నిర్వహణ బాధ్యత తీసుకోవాలి
- కృతజ్ఞత సత్కార సభలో హైకోర్టు న్యాయమూర్తుల సూచన
- ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి హాజరైన న్యాయవాద సంఘాల ప్రతినిధులు
- పదిమంది హైకోర్టు న్యాయమూర్తులను సత్కరించిన బార్ అసోసియేషన్లు

విజయనగరం,నవంబర్ 11 (వార్తాప్రభ) : రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ లేనివిధంగా విజయనగరం జిల్లా కోర్టుకు ఆధునిక వసతులతో కూడిన నూతన భవన సముదాయం మంజూరయ్యాయని, సుదీర్ఘకాలం పాటు నిలిచేలా భవన నిర్మాణం సమయంలోనే న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని పలువురు హైకోర్టు న్యాయమూర్తులు సూచించారు. ముఖ్యంగా యువ న్యాయవాదులే ఈ భవనాల్లో న్యాయవాద వృత్తిలో ప్రాక్టీస్ చేయనున్నందున వారిపైనే భవనాల నిర్మాణం, నిర్వహణ బాధ్యత అధికంగా వుంటుందన్నారు. విజయనగరం బార్ అసోసియేషన్ చూపిన ఐక్యత, పట్టుదల, సంకల్పంతోనే నూతన భవనాల మంజూరు సాకారమయ్యిందని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తులుగా, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా తమ వంతు పాత్రను నిర్వర్తించామని, ఈ భవనాల కోసం ప్రత్యేకంగా ఏవిధమైన ప్రయత్నాలు చేయలేదని పలువురు హైకోర్టు న్యాయమూర్తులు పేర్కొన్నారు. రాష్ట్రానికి న్యాయమూర్తులను అందించడంలో విజయనగరం ముందంజలో వుందన్నారు. విజయనగరం జిల్లా కోర్టు నూతన భవన సముదాయం నిర్మాణానికి రూ.100 కోట్లతో మంజూరు చేసిన నేపథ్యంలో ఈ జిల్లాకు గతంలో అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా పనిచేసిన పలువురు న్యాయమూర్తులకు, జిల్లా వాసులైన హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞత పూర్వక అభినందన సభ ఆదివారం నగరంలోని రింగురోడ్డులో గల ఒక ఫంక్షన్ హాలులో నిర్వహించారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయనతోపాటు గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దోనాడి రమేష్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ చీమలపాటి రవి, జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ కె.మన్మధరావు, జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్, జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి తదితరులను శాలువ, మొమెంటోతో విజయనగరం, విశాఖ, పార్వతీపురం జిల్లాల బార్ అసోసియేషన్ల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ వదిలివేయబడిన చెరువులో తేలికపాటి మట్టితో కూడిన నేలపై నిర్మించిన కారణంగానే గతంలో 30 ఏళ్ల క్రితం నిర్మించిన కోర్టు భవనాలు దెబ్బతిన్నాయని చెప్పారు. జిల్లా బార్ అసోసియేషన్ ధృడ సంకల్పంవల్లే ఈ ప్రాజెక్టు ఇంత త్వరగా కార్యరూపం దాల్చిందన్నారు. బార్ సభ్యుల కృషికి తన తోటి హైకోర్టు న్యాయమూర్తుల సహకారం లభించడంతోపాటు, జిల్లా వాసిగా సొంత జిల్లాకు న్యాయవ్యవస్థ పరిధిలో ఏదైనా చేయాలనే తన తపన తోడై భవనాల మంజూరు త్వరగా సాకారమైందన్నారు. ప్రస్తుత అవసరాలకు తగినట్టుగా న్యాయవ్యవస్థకు మౌళిక వసతులు కల్పించాలని సుప్రీంకోర్టు ఇప్పటికే నిర్ణయించిందని దెబ్బతిన్న పాత కోర్టు భవనాల స్థానంలో ఆధునిక వసతులతో కొత్తవి మంజూరు చేసేందుకు ప్రాధాన్యమిస్తున్నారని పేర్కొన్నారు. భవనాల నిర్మాణం నిర్ణీత

- 8లో

2.94లక్షల కోట్లతో బడ్జెట్

- ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టిందంటూ గత ప్రభుత్వంపై విమర్శలు
- బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి
- ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమం కేంద్రంగా కేటాయింపులు

అమరావతి,నవంబర్ 11 (వార్తాప్రభ) : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమైయ్యాయి. శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. 2.94లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆర్థిక సంవత్సరంలో మిగిలిన నాలుగు నెలల కాలానికి బడ్జెట్ ను ఆయన ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం అంచున ఉందని తెలిపారు. అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. గత దుర్మార్గపు ప్రభుత్వ పాలనను ప్రజలు పాతరేసారని తెలిపారు. స్వామి వివేకానందుడి స్ఫూర్తిదాయకమైన మాటలతో తన ప్రసంగాన్ని ముగిస్తున్నట్లు ప్రకటించారు. "మనం ఎలా ఉన్నామో దానికి మనమే బాధ్యులం. మనం ఎలా ఉండాలనుకున్నా అలా మనల్ని మనం తయారుచేసుకునే శక్తి మనకుంది. మనం ఇప్పుడు ఉన్నది మన గత చర్యల ఫలితమైతే, భవిష్యత్తులో మనం ఏమి కావాలనుకుంటున్నామో అది మన ప్రస్తుత చర్యల ద్వారా ఖచ్చితంగా నిర్ణయించబడుతుంది. కాబట్టి ఎలా నడుచుకోవాలో మనం తెలుసుకోవాలి." ఈ మాటలతో ఆయన బడ్జెట్ను గౌరవసభ ఆమోదం కోసం సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ఇది. రూ.43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం రైతులకు పంటల బీమా అందించలేదని, వడ్డీలేని రుణాలు, భూసార పరీక్షలకు తాము ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వ్యవసాయ బడ్జెట్‌లో భాగంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి రూ.11.33 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ఉద్యానశాఖకు రూ.3469.47 కోట్లు కేటాయించారు. భూసార పరీక్షలకు రూ.38.88 కోట్లు కేటాయించారు. అన్నదాత సుఖీభవకు రూ.4,500 కోట్లను వ్యవసాయ బడ్జెట్‌లో కేటాయించారు. వ్యవసాయ మార్కెటింగ్‌కు రూ.314.88 కోట్లు కేటాయించారు.

బడ్జెట్ కేటాయింపు ప్రతిపాదనలు : ద్రవ్య లోటు రూ. 68,743 కోట్లు రెవెన్యూ లోటు రూ. 34,743 కోట్లు రెవెన్యూ వ్యయం అంచనా రూ. 2.34 లక్షల కోట్లు మూలధన వ్యయం రూ. 32,712 కోట్లు జిఎస్ డిపి రెవెన్యూ లోటు 4.19% ద్రవ్య లోటు 2.12% వైద్య ఆరోగ్య శాఖకు రూ. 18,421 కోట్లు గ్రామీణ అభివృద్ధి శాఖకు రూ. 16,739 కోట్లు దీపం పథకానికి రూ. 895 కోట్లు దీపం పథకం ద్వారా ఐదు లక్షల మందికి లబ్ధి పాఠశాల విద్యాశాఖకు రూ. 29,909 కోటు ఉపాధ్యాయులపై యాపుల భారం తగ్గింపు గృహ నిర్మాణం రూ. 4012 కోట్లు నైపుణ్యాభివృద్ధి శాఖ రూ. 12 15 కోట్లు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధికి రూ. 16,739 కోట్లు జనవనరులకు రూ.16705 కోట్లు ఉన్నత విద్యకు రూ. 2,326 కోట్లు పట్టణాభివృద్ధి రూ.11, 490 కోట్లు బీసీ సంక్షేమం కోసం రూ. 3907 కోట్లు మైనార్టీ సంక్షేమం కోసం రూ. 4376 కోట్లు ఇంధన రంగం %-% రూ. 8207 కోట్లు పోలీస్ శాఖకు రూ. 8495 కోట్లు స్టీ సంక్షేమం %-% రూ. 7557 కోట్లు అటవీ పర్యావరణ శాఖ %-% రూ. 687 కోట్లు

జగన్ కు భారీషాక్.. 11 మంది సభ్యత్వాల రద్దు?

విజయవాడ,నవంబర్ 11 (వార్తాప్రభ) : వైసీపీ అధినేత జగన్‌కు భారీ షాక్ తగలనుందా? ఆయనతోపాటు.. వైసీపీ తరఫున ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో విజయం దక్కించుకున్న 11 మంది ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేసే దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందా? అంటే.. తాజా పరిణామాలను బట్టి ఔననే చెప్పాలి. కూటమి సర్కారు తాజాగా గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు లేఖ రాసింది. దీనిలో వైసీపీ ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని కోరింది.అసెంబ్లీ సమావేశాలకు రాబోమంటూ.. వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు(ప్రధాన కాదు) వైఎస్. జగన్ చేసిన వ్యాఖ్యల తాలూకు వీడియోను ఈ లేఖకు జత చేసింది. ఈ నేపథ్యంలో సభకు రాని వారి సభ్యత్వాలను రద్దు చేసే అధికారం గవర్నర్‌కు ఉందని.. ఈ నేపథ్యంలో కఠినంగా వ్యవహరించి నిర్ణయం తీసుకోవాలని కూటమి రాసిన లేఖలో స్పష్టం చేసింది. అంతేకాదు.. గవర్నర్ తీసుకునే నిర్ణయం.. భవిష్యత్తు తరాలకు మార్గదర్శిగా ఉండాలని కూడా కోరింది. అంటే.. కూటమి సర్కారు చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. వైసీపీ ద్వంద్వ విధానాలను ఎండగట్టడమే కాకుండా.. సభ్యత్వాలను సైతం రద్దుచేయించే దిశగా అడుగులు వేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. నిజానికి బడ్జెట్ సమావేశాలను బాయికాట్ చేయడం ద్వారా ఏదో సాధించాలని జగన్ భావించారు. కానీ, అది ఆయన అస్తిత్వానికే ఇప్పుడు ఇబ్బందులు తెచ్చేలా మారిపోయింది. దీంతో భవిష్యత్తు మరింత గందరగోళంగా మారనుంది.

జగన్ లాంటి వారు ఉంటారని ఊహించి ఉండరు!

వైసీపీ ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని కోరుతూ.. కూటమి సర్కారు లేఖ రాయడం వరకు బాగానే ఉంది. అసలు గవర్నర్‌కు ఈ సభ్యత్వాలను రద్దుచేసే అధికారం ఉందా? అనేది ప్రశ్న. రాజ్యాంగంలోని ఆర్టికల్ 163 నుంచి 165 వరకు అసెంబ్లీ వ్యవహారాలకు సంబంధించిన గవర్నర్ విధులను స్పష్టం చేస్తుంది. సభ్యులతో ప్రమాణం చేయించడం, వారి కార్యకలాపాలను పర్యవేక్షించడం, అదేవిధంగా సభను జాగ్రత్తగా నడిపించడం వంటివి గవర్నర్ అధీనంలో ఉంటాయి. అయితే.. సభ్యుల సభ్యత్వాలను రద్దు చేసే అధికారం విషయం రాజ్యాంగంలో ప్రస్తావించలేదు. అంటే.. జగన్ వంటి నాయకులు ఉంటారని రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరు. అందుకే.. సభ్యత్వాల రద్దు అంశాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. దీంతో ఇప్పుడు గవర్నర్ ఏం చేస్తారన్నది చూడాలి.

ప్రజారంజక బడ్జెట్ - రాష్ట్ర మంత్రి కే పార్థసారధి



అమరావతి,నవంబర్ 11 (వార్తాప్రభ) : 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కూటమి ప్రభుత్వం ప్రజా రంజక బడ్జెట్ ను ప్రవేశపెట్టింది.. ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రాష్ట్రం ఆర్థికంగా చిద్రమైనా కూడా ఎంతో అనుభవజ్ఞులైన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఈరోజు బడ్జెట్ ప్రవేశపెట్టారు.. ప్రజలు ఎంతో విశ్వాసంతో, పూర్తిగా చిద్రమైన రాష్ట్రాన్ని పట్టా లెక్కిస్తారనే నమ్మకంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఘనవిజయం అందించారు.. గత ప్రభుత్వం పూర్తిగా అధికార దుర్వినియోగానికి పాల్పడడమే కాకుండా వ్యవస్థలన్నింటినీ నాశనం చేసింది.. గత ఐదేళ్లలో వ్యక్తి కోసం పరిపాలనా? ప్రజల కోసం పరిపాలనా? అన్నట్లు పరిస్థితులు కనిపించిన వైనం.. రాష్ట్ర ఆర్థిక వనరులను, కేంద్ర ప్రభుత్వ నిధులను, సహజ వనరులను దారి మళ్లించారు.. గత ప్రభుత్వంలో ఎక్సైజ్, ఇసుక పాలసీలు పూర్తిగా లోపభూయిష్టం.. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.. ఈ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చినవి, ఇవ్వనివి కూడా ఈ ఐదు నెలలలోనే అమలు చేసి చూపిస్తోంది.. ఎన్టీఆర్ భరోసా పథకం కింద రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచడం జరిగింది.. వికలాంగుల పెన్షన్ను రూ.10000 దాకా పెంచడం జరిగింది.. పెన్షన్ను పెంచడానికి గత ప్రభుత్వం నాలుగున్నర ఏళుతీసుకుంటే కూటమి ప్రభుత్వం ఒక నెలలో పెంచి చూపించింది.. పెన్షన్ల కోసం ప్రస్తుతం నెలకు 4400 కోట్లు ఖర్చు చేస్తున్నారు.. రూ.840 కోట్లతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.. రైతులకు గత ప్రభుత్వం రూ.1647 కోట్లు ఎగ్గొడితే ఈ ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది.. కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్లో 2 లక్షల 94 వేల కోట్ల ఆదాయాన్ని చూపించడం జరిగింది..

ఆరోగ్య రంగంపై జగన్ నిర్లక్ష్యం వహించారు

- గత ప్రభుత్వానికి మాటలు ఘనం.... చేతలు శూన్యం...
- కేంద్ర నిధులు దారి మళ్లింపు తప్ప బడ్జెట్ నుండి పైసా విదల్చలేదని విమర్శ
- కూటమి ప్రభుత్వానిది చేతల ప్రభుత్వమని స్పష్టీకరణ
- ఆరోగ్య రంగానికి రూ.18,421 కోట్లు కేటాయించడం శుభ పరిణామమం
- ఎపి అసెంబ్లీ మీడియా పాయింట్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి,నవంబర్ 11 (వార్తాప్రభ) : గతంలో వైఎస్ జగన్మోహనరెడ్డి నేత్రుత్వం లోని ప్రభుత్వం ఆరోగ్యరంగం పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించిందని వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సోమవారం నాడు ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్లో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత బడ్జట్లో కూటమి ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి రు.18,421 కోట్లు కేటాయించిందని, ఇది గత ప్రభుత్వ కేటాయింపుల కన్నా 23 శాతం అధికమని చెప్పారు. వైసిపి సర్కారు అధికారంలో వున్న కాలంలో ప్రవేశపెట్టిన ఐదు బడ్జెట్ల లోనూ కేటాయింపుల మాటలు ఘనంగా వున్నాయి తప్ప ఆచరణలో శూన్యహస్తం చూపారన్నారు. ఆర్భాటంగా 17 వైద్య కళాశాలలు ప్రారంభిస్తున్నామని ప్రకటించారు తప్ప అందుకు బడ్జెట్లలో ఏమీ కేటాయించలేదన్నారు. అంతేకాక ఈ కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రాంట్ల నిధులను కూడా దారిమళ్లించారన్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రు. 8,550 కోట్ల నిధులు ఖర్చుపెట్టినట్లు నాడు ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. వాస్తవానికి 17 వైద్య కళాశాలలకు ఒక్కో దానికి రూ.550 కోట్ల వంతున ఖర్చు పెట్టాల్సి వున్నప్పటికీ, కేవలం రు.2,100 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి చేతులు దులుపుకున్నారన్నారు. ఇందులో గత ప్రభుత్వం పదిలివేసిన బకాయిల మొత్తం రు.700 కోట్ల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందన్నారు. దీనిని పరిశీలిస్తే గత ప్రభుత్వం 17 వైద్య కళాశాలల ఏర్పాటుకు సంబంధించి రు.1400 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టిన విషయం తెలుస్తోందన్నారు. కానీ మొత్తం రు.8,550 కోట్లు ఖర్చు పెట్టామంటూ చెయ్యనిదానిని చేసినట్లు జగన్మోహనరెడ్డి చెప్పుకుంటున్నారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. దీనికి తోడు మరిన్ని అవాస్తవాలను జోడించి తన సొంత మీడియాలో కథనాలు వండి వారుస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఖర్చుపెట్టిన రు.1,400 కోట్ల మొత్తంలో కూడా కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఒక్కో కళాశాలకు రు.190 కోట్ల వంతున గ్రాంటు మంజూరు చేసిందని మంత్రి వివరించారు. మచిలీపట్నం, పాడేరు, పిడుగురాళ్ల వైద్య కళాశాలలకు కేంద్రం ఒక్కోదానికి రు.195 కోట్ల వంతున గ్రాంట్ మంజూరు చేసిందని చెప్పారు. నబార్డు ప్రత్యేక సహాయ పథకం కింద కేంద్రం ఈ నిధులు కేటాయించిందని వివరించారు. అయితే ఈ నిధులను కూడా గత ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు విషయంలో రాష్ట్ర బడ్జెట్ నుండి ఒక్క పైసా అయినా ఖర్చు పెట్టారా అని ఆయన మాజీ సిఎం జగన్మోహనరెడ్డిని నిలదీశారు. గత ప్రభుత్వం ఎంత కేటాయించిదీ, ఎంత ఖర్చు పెట్టిందన్న వివరాలు అధికారికంగా ప్రభుత్వం వద్ద వున్నాయన్నారు. ప్రతి కళాశాలకూ ఫైనాన్షియల్ టై అప్ వుందని, కొత్త వైద్య కళాశాలకు కేంద్రం కేటాయించిన రు.500 కోట్ల నిధులను కూడా దారి మళ్లించారన్నారు. అంతేకాక కళాశాలల నిర్మాణం పేరుతో అదనంగా రు.1500 కోట్లు అప్పులు చేశారన్న విషయం తెలుస్తోందని, ఇందుకు సంబంధించిన వాస్తవాలు కూడా త్వరలోనే వెలుగులోకొస్తాయని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి సంబంధించిన ఖాతాల నుండి రు.400 కోట్ల మేర గత ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. ఈ నిధులు ఎందుకు ఖర్చు పెట్టారన్న విషయంపై అధికారిక వివరాలేవీ లేవన్నారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం జరుగలేదని, అందుకు సంబంధించిన రు.500 కోట్ల నిధులు ఏం చేశారో తెలియటం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల నిర్మాణానికి సంబంధించి 17 లక్షల కోట్లు నిధులు కేటాయించిందని, మొత్తం 10532 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల నిర్మాణానికి కాను కేవలం 2000 నిర్మించి గత ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు.

బీసీ స్టడీ సర్కిల్లే ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఈ నెల 16 నుంచి ప్రారంభం
- ఒక్కో సెంటర్ లో 200 మంది అభ్యర్థులకు శిక్షణ
- రాష్ట్ర వ్యాప్తంగా 5,200 మందికి..
- అదనంగా 520 మంది ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కూడా శిక్షణ
- నెలకు రూ.1500ల స్టయిఫండ్..మెటీరియల్ లో అదనంగా మరో రూ.వెయ్యి
- ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ ఉచిత కోచింగ్
- ఈ నెల 18న రాష్ట్ర పండగగా కనకదాస జయంతి
- బడ్జెట్ భేష్ : మంత్రి సవిత

అమరావతి,నవంబర్ 11 (వార్తాప్రభ) : బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ నెల 16 నుంచి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిచనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుంటూరులో డీఎస్సీ కోచింగ్ సెంటర్ల ను తాను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కోచింగ్ సెంటర్ లో 200 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,200 మందికి కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం చొప్పున సీట్లు కేటాయించామన్నారు. వారితో పాటు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 520 సీట్లు అదనంగా కేటాయించామన్నారు. 2 నెలల పాటు ఇవ్వనున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ సమయంలో నెలకు 1500 రూపాయి చొప్పున స్టయి ఫండ్ అందజేయనున్నామన్నారు. మెటీరియల్ కోసం అదనంగా మరో రూ.1000లు ఇవ్వనున్నామన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో ఆయా సబ్జెక్టులపై బోధన అందించనున్నామన్నారు.

ఆఫ్ లైన్లోనూ కోచింగ్.. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆసక్తి చూపిన వారందరికీ శిక్షణివ్వనున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేక యాప్ రూపకల్పన చేశామన్నారు. ఈ యాప్ లో సబ్జెక్టుల వారీగా నిపుణులైన వారితో క్లాసుల నిర్వహిస్తున్నామన్నారు. క్లాసులతో ఈ యాప్ లో పాత క్వశ్చన్ పేపర్లు, మోడల్ పేపర్లు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. బీఈడీ అర్హతతో పాటు టెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికే ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. ఆన్ లైన్ అభ్యర్థులకు తమకిష్టమైన సమయాల్లో యాప్ ను **ఓపెన్ చేసుకుని క్లాసులు వినే అవకాశం..** ఆన్ లైన్ కోచింగ్ తో గృహిణులకు, ప్రైవేటు, ప్రభుత్వ రంగంలో పనిచేసే పార్ట్ టైమ్ ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఆఫ్ లైన్...ఆన్ లైన్...ఏదో ఒకే విధానంలో మాత్రమే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అవకాశం ఇవ్వనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

రాష్ట్ర పండగగా కనకదాస జయంతి.. ఈ నెల 18న గురు కనకదాస జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తన కీర్తనలు, సాహిత్యంతో సమాజ అసమానతలపై గొంతెత్తిన సాహిత్యకారుడు, సంఘ సంస్కర్త గురు కనకదాస అని అన్నారు. కర్నాటకలో జన్మించిన కనకదాస... రాయలసీమలోనూ కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిని అన్నారు. ఇటువంటి మహానీయుని జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల, పంచాయతీ స్థాయిల్లోనూ కనకదాస జయంతి నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. అనంతపురంలో నిర్వహించనున్నామని మంత్రి తెలిపారు. బీసీలను, వారి సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తూ... వారి ఉన్నతి కోసం సీఎం చంద్రబాబునాయుడు ఎంతో ప్రాధాన్యతమిస్తున్నారన్నారు. ఇటీవలే వాల్మీకి జయంతిని, విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండగలు జరుపుకున్నామన్నారు. ఇపుడు గురు కనకదాస జయంతిని కూడా రాష్ట్ర పండుగగా జరుపుకోబోతున్నామని మంత్రి సవిత తెలిపారు.

బీసీల రాజ్యాధికారం కోసం పోరాటమే శరణం

● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు

శ్రీశైలం,నవంబర్ 11 (వార్తాప్రభ) : బీసీల రాజ్యాధికారం కోసం పోరాటమే శరణం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీకృష్ణ అన్నదాన సత్రం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ఫోన్ ద్వారా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంఘం నేతృత్వంలో రాష్ట్ర నలుమూలల నుండి శిక్షణ కార్యక్రమాలకు ఆయన అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో బీసీలు రాజ్యాధికారం వచ్చే సమయం ఆసన్నమైందనే ఇందుకోసం ఐక్యంగా అందరూ బీసీలను పనిచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ ఆయన ప్రకటించారు. రాష్ట్ర నూతన కమిటీని, జిల్లా కమిటీ ఏర్పాట్లు పూర్తి బాధ్యతలు ఆయనకే అప్పగించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసింహ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ పద్మ లత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుబోయిన శ్రీనివాస్ యాదవ్, కాటమరాజు దేవస్థానం కమిటీ చైర్మన్ పల్లెబోయిన వెంకట్ రాజు యాదవ్, రాష్ట్ర మహిళా కార్య నిర్వాహకురాలు వరి శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి ఉల్లకుల నీలకంఠేశ్వరయాదవ్, కూచిపూడి వాసుదేవ రావు తదితర నాయకులు మాట్లాడుతూ సామాజిక స్థితిగతులపై, బీసీలకు రిజర్వేషన్ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్, బీసీలు రాజ్యాధికారం, మహిళా సాధికారత, గ్రామీణప్రాంతాలలో బీసీల స్థితిగతులపై, కిమిలేయర్, ప్రత్యేక శిక్షణలో పలువురు వక్తలు మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బి. సి.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వన సమారాధనతో ఐక్యత : మంత్రి వాసంశెట్టి సుభాష్

● ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో కోలాహలంగా వన సమారాధన ఆకట్టుకున్న పంతం గన్ షాట్

కాకినాడ రూరల్,నవంబర్ 11 (వార్తాప్రభ) : నాయకులు,కార్యకర్తల మధ్య ఐకమత్యం నింపేందుకు వన సమారాధనలు తోడ్పడతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.రాజకీయ పార్టీలకు అతీతంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే,జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియా శీలక సభ్యులు,కూటమి నాయకుల కుటుంబాలతో ఏర్పాటు చేసిన 4వ కార్తీక వన సమారాధన మహోత్సవంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంవత్సరానికి ఒకసారి నిర్వహించుకునే ఈ వన సమారాధన నాయకులు కార్యకర్తలు మధ్య ఐక్యత నింపి మరింత ఉత్సాహంగా పని చేసేందుకు దోహదపడుతుందన్నారు. నాయకుల్లో సమైక్యత ఉంటే పార్టీ మరింత బలోపేతం కాగలదని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే పనిలో ఉన్నారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురంధేశ్వరిలు రాష్ట్ర పురోభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలు సమర్థవంతంగా తిప్పి కొడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందన్నారు. కూటమి నాయకులను ఏకతాటిపై తీసుకొచ్చే విధంగా భారీ స్థాయిలో ఈ వన సమారాధన ఏర్పాటుచేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమత మయ్యే నాయకులు, కార్యకర్తలను ఏకం చేసి, వారి మధ్య సమన్వయం నింపేందుకు ప్రతి ఏటా ఈ వన సమారాధన ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. కూటమి నాయకులు అందరూ ఏకతాటి పైకి వచ్చి ఐకమత్యంతో ముందుకెళ్తూ కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతును కొనసాగించాలని కోరారు. ఈ ఐక్యత ఎప్పుడు ఇలానే కొనసాగాలని ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)కోరారు. కాకినాడ రూరల్ కిరణ్ కంటి ఆసుపత్రి సమీపంలో గల మామిడి తోటలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశ వన సమారాధన లో శాసనసభ్యులు వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,మాజీ ఎమ్మెల్యేలు వర్మ, పిల్లి అనంతలక్ష్మి, స్టేట్ సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్, కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం, వేలాది మంది మన సమారాధనలో పాల్గొన్నారు.ఉదయం పూజ కార్యక్రమంతో మొదలై, ఆట పాటలతో, అతిథుల ప్రసంగాలతో ఆద్యాంతం ఘనంగా జరిగింది,అనంతరం పలు పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విజేతలకు (ఫ్రిడ్జి, వాషింగ్ మిషన్, మైక్రో వేవన్ తదితర బహుమతులను అతిథులు చేతుల మీదుగా విజేతలకు అందించారు.ఈ కార్యక్రమంలో తెదేపా, భాజపా,జనసేన పార్టీల శ్రేణులు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

● ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26,000రూ. అమలు చేయాలి ● సిపిఎం ప్రజాపోరు డిమాండ్

కాకినాడ,నవంబర్ 11 (వార్తాప్రభ) : ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులను పర్మినెంట్ చేయాలని సిపిఎం జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జీ, నగర కన్వీనర్ పలివెల వీరబాబు లు డిమాండ్ చేశారు. ఈనెల 8 వతేదీ నుండి సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపోరు క్యాంపెయిన్ లో భాగంగా ఆదివారం సాయంత్రం కాకినాడ 31వ డివిజన్ రాగంపేటలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ కాకినాడ నగరంలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, మున్సిపల్ కార్పొరేషన్, జె.ఎన్.టి.యు.కె. తదితర ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. పలివెల వీరబాబు మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో అక్రమంగా తొలగించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ తదితర కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లో ప్రజలు పాల్గొనాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, దుంపల ప్రసాద్, సిహెచ్ .వేణు, లతోపాటు ఎం .నాగలక్ష్మి, సిహెచ్ .విజయకుమార్, ఆర్. తలుపులమ్మ , అనిత, శివ శంకర్, తిలక్ తదితరులు పాల్గొన్నారు

14 న లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గన్నవరం,నవంబర్ 11 (వార్తాప్రభ) : దావాజిగూడెం గ్రామంలోని ఎన్టీటీపీ కళాశాలలో ఈ నెల 14వ తేదీ లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు దండమూడి శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడకు చెందిన లయన్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఈ క్యాంప్ నిర్వహించనున్నట్లు చెప్పారు. రక్తదానం చేసేందుకు ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.

ఉర్దూ ఉపాధ్యాయిని ముంతాజ్ బేగం కు ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయిని అవార్డు..

పెడన,నవంబర్ 11 (వార్తాప్రభ) : పట్టణంలోని వీరభద్ర పురం ఉర్దూ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉర్దూ ఉపాధ్యాయిని గా పనిచేయుచున్న ముంతాజ్ బేగం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమి వారు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రకటించారు.భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137 వ జయంతి పురస్కరించుకుని ది సోమవారం మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా విజయవాడ లోని తుమ్మల పాలెం కళాక్షేత్రంలో సోమవారం జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం లో ముంతాజ్ బేగం మైనారిటీ సంక్షేమ శాఖ మాత్యులు ఎన్ మహమ్మద్ ఫరూక్ ఆరోగ్యం , కుటుంబ సంక్షేమ వైద్య విద్య మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ ద్వారా ఈ అవార్డును అందుకున్నారు. 2000 సం మచిలీపట్నం లోని ఎయిడెడ్ పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయిని గా విధుల్లో జాయిన్ అయినప్పటి నుండి దాదాపు 24 సం ల పాటు ఉర్దూ ఉపాధ్యాయినిగా పనిచేసిన ఆమె ఎంతోమంది మైనారిటీ బాల బాలికల విద్యాభివృద్ధి కి పాటు పడ్డారు. ఈ సందర్భంగా పెడన మండల విద్యాశాఖ అధికారులు దుర్గ ప్రసాద్ వై వి హరనాథ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ డి ఈసా మైనారిటీ ప్రముఖులు, తదితరులు ఆమెను అభినందించారు.

అన్న ప్రసాద వితరణ స్ఫూర్తిదాయకం : డాక్టర్ చప్పిడి

కాకినాడ,నవంబర్ 11 (వార్తాప్రభ) : అన్న ప్రసాద వితరణ స్ఫూర్తిదాయకమని ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు వెళ్లాలని చిన్నతనం నుండి నేర్పించాలని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మా రామ్ క్లబ్ అధ్యక్షులు పెంకే శివకుమార్ అధ్యక్షతన గాంధీనగర్ చిల్డ్రన్ హోమ్ లో జరిగిన శివకుమార్ కుమార్ కుమార్తె హరిప్రియ జన్మదిన వేడుకలు సందర్భంగా భోజన ఏర్పాట్లు పెన్ను,పెన్సిల్ తదితరు వస్తువులు బహుకరించారు. ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు విచ్చేసి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో ఉత్సాహాన్ని నింపుతాయని ప్రతి ఒక్కరు చెడుదారులు వెళ్లకుండా ఇటువంటి హోములో చిన్నారులు మధ్య చేసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి తెల్లగాని వీరభద్రరావు, కోశాధికారి వరప్రసాద్ ,దంగేటి సత్తిబాబు ,ఏం. వివి.సత్యనారాయణ, వెంకటేష్, అబ్బో ఒకసారి వాసన్ శెట్టి శశికళ, వాసంశెట్టి సందగోపాల్, హరిప్రియ, పెంకే రమాశ్రీ, వెంకట సాయి,స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

300 ప్లస్ సభ్యత్వ నమోదు కేక్ కటింగ్

విస్సన్నపేట,నవంబర్ 11 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని కొర్లమండ గ్రామపంచాయతీ పరిధిలో 300 మంది సభ్యత్వ నమోదు దాటడంతో టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు(త్రినాథ వరప్రసాద రావు) టిడిపి తెలుగు యువత పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని టిడిపి కుటుంబ సభ్యునిగా సభ్యత్వం కల్పించి అన్ని బెనిఫిట్ లు అందే విధంగా ప్రతి కార్యకర్త కుటుంబమునకు భరోసా ఇచ్చే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. నెక్కలపు చటర్జీ చౌదరి, తెలుగు యువత అనుమోలు మురళి బి కే కరీముల్లా అశోక్ కే సుబ్బారావు నాగేశ్వరరావు కె రాకేష్ పైలట్ ఎల్ఐసి శ్రీనివాసరావు జి నాగ అనిల్ ఎన్ కృష్ణారావు టి రాము షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు

సోమన్న "చిరు మువ్వలు" పుస్తకావిష్కరణ హైదరాబాద్ లో

హైదరాబాద్,నవంబర్ 11 (వార్తాప్రభ) : పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు గద్వాల సోమన్న రచించిన "చిరు మువ్వలు" పుస్తకావిష్కరణ కార్యక్రమం విశ్రాంత అటవీశాఖ అధికారి ఎ. యల్.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో,వారి చిన్న కుమారుడు సాఫ్ట్ వేరే ఇంజనీరు ఎ. చంద్రమోహన్ రెడ్డి, శైలజారెడ్డి దంపతుల నూతన గృహ ప్రవేశం సందర్భంగా తెల్లాపూర్, హైదరాబాద్ లో విశ్రాంత భూగర్భ గనుల శాఖ అధికారి డా. వి.డి. రాజగోపాల్, విశ్రాంత అటవీశాఖ అధికారి ఏ.ఎల్.కృష్ణారెడ్డి మరియు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద ఘనంగా జరిగింది.అనతి కాల వ్యవధిలో 58పుస్తకాలు వ్రాసి ముద్రించిన గద్వాల సోమన్న ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కళారుడు,తెలుగు భాషోపాధ్యాయుడు డి. కేశవయ్య,కవులు కొప్పుల ప్రసాద్, జి.రాజేంద్రప్రసాద్,అరవా రవీంద్ర బాబు మరియు అతిరతిమహారథులు, ఉపాధ్యాయులు శ్రేయోభిలాషులు, సాహితీమిత్రులు మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

కృత్తివెన్ను,నవంబర్ 11 (వార్తాప్రభ) : భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ ఎమ్ ఏసు పాదం,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మౌలానా చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ మౌలానా జన్మ దినాన్ని రాష్ట్రీయ శిక్షా దివస్ అనికూడా పిలుస్తారని,దేశంలోనే విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులని,స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి మొదటి విద్యా శాఖా మంత్రిగా 1947 నుండి 1958 వరకు సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు స్వయంగా సాహితీవేత్త అయిన మౌలానా ఇండియా విన్స్ ఫ్రీడమ్ ను వ్రాసారు ఈయన విద్యాశాఖ మంత్రి గాపనిచేసిన తొలి ఐదేళ్లలో నే యూ జి సి ఐ సి సి ర్ ఏ ఐ సి టీ యూ సి ఐ న్ ర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల తో పాటు ఖరగ్ పూర్ లో సాంకేతిక విద్యా సంస్థను ఏర్పాటు చేశారని అన్నారు.మౌలానా విద్యారంగానికి చేసిన సేవలకు గుర్తుగా1992 లో భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన "భారత రత్న "ఇచ్చి గౌరవించింది అని అన్నారు. ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్ యేసు బాబు జె రాజ్య లక్ష్మి మురళీ కృష్ణ జి రాజ్య లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలానా సేవలు చిరస్మరణీయం

● నాటి విద్యా మంత్రిగా మౌలానా చేసిన కృషి ఫలితమే నేటి విద్య అభివృద్ధికి సోపానం ● ఎంపీ గంటి హరీష్ మాధుర్ . ● జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్

అమలాపురం,నవంబర్ 11 (వార్తాప్రభ) : సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో గల గొల్లగూడెం ప్రాంతంలో ఉన్న ఉర్దూ పాఠశాల నందు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి 137వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధుతో పాటు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యాశాఖ మంత్రిగా ఆయన వేసిన బాటలు నేటి విద్యారంగానికి సోపానంగా మారాయని అందరికీ విద్య అందాలనే ఉద్దేశంతో విద్యా రంగంలోని టెక్నాలజీతో పాటు విద్యా అభివృద్ధికి బాటలు వేశారని ఆనాటి బాటలు నేటి విద్యారంగానికి సోపానంగా మారాయని వారు తెలిపారు. అనంతరం పాఠశాల బాలబాలికలకు పెన్నులు, పుస్తకాలు ఎంపీ హరీష్ మధు వాటిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అధ్యక్షులు ఎండి బషీర్ కార్యదర్శి హుస్సేన్ అమలాపురం నియోజకవర్గం టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అమీర్, జనసేన నాయకులు ఎండి షఫీ, కరీముల్లా బాబా, ఎంఎం షరీఫ్, ఎండి మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు గుదిబండగా క్రిమిలేయర్

● అవగాహన లేనీ అధికారుల అలసత్వంతో నష్టపోతున్న ఓ.బీ.సీ.వర్గాలు ● ఆగ్రహం వ్యక్తం చేసిన జాతీయ బీసీ నేత పి.ఎల్.పి. యాదవ్

శ్రీశైలం, **నవంబర్ 11 (వార్తాప్రభ) :** రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి బీసీ సామాజిక వర్గం ఉన్నది కోసం తీవ్రమైనటువంటి కృషి చేస్తున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ తెలియజేశారు. సోమవారం ఉదయం శ్రీశైలం యాదవ సత్ర కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా మరోసారి ఎంపిక కాబడిన లాకా వెంగళరావు యాదవ్ ఆధ్వర్యంలో 18 జిల్లాల బీసీ సంఘాల ప్రతినిధులు హాజరైనటువంటి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 18 జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించడం జరిగింది జాతీయ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో దేశస్థాయిలో ఢిల్లీలో చేసినటువంటి బీసీల ఉన్నది కోసం అనేక ధర్నాలకు కేంద్ర ప్రభుత్వం స్పందిస్తున్నదని త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేస్తారని చట్టసభల్లో బీసీ బిల్లులు పాస్ అయినందువల్ల ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా అనేకమంది అర్హులైనటువంటి బీసీలు గెలుపొందే అవకాశం ఉందని తద్వారా జనాభాలో 60 శాతం వరకు ఉన్నటువంటి బీసీల ఉన్నతి కోసం ప్రయత్నించిన వారవుతారని కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి లాకా వెంగళరావు సందేశం ఇచ్చారు.. అనేక మైనటువంటి బీసీ సమస్యల్లో ప్రధానమైనటువంటి క్రిమిలేయర్ అనే అంశం బీసీలకు గుది బండగా మారిందని దీనివల్ల అనేకమందికి అవగాహన లేక ఓబీసీ సర్టిఫికెట్ ను పొందలేకపోతున్నారని, దీనంతటికీ అనేకమంది అవగాహన లేని అధికారుల అలసత్వమే కారణమని లక్ష్మీ ప్రసాద్ యాదవ్ తెలియపరిచారు. రాష్ట్ర కమిటీ నూతన అధ్యక్షులుగా మరోసారి ఎంపికైన లేక వెంగల్ రావు ఆధ్వర్యంలో 18 జిల్లాల అధ్యక్షులు అందరూ కూడా వారి వారి జిల్లాల్లో చైతన్యవంతమైనటువంటి సమావేశాలు నిర్వహించాలని వారు కోరారు.ఈ సమావేశంలో జాతీయ రాష్ట్రస్థాయి బాధ్యులు పాల్గొని బీసీల ఉన్నతి కోసం తీసుకుని చర్యాల గురించి చర్చించి రాష్ట్ర పెద్దలను కలవాలని కూడా తీర్మానించడం అయినది. ఈ పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర బీసీ సంఘం నాయకులు జీకే వెంకటరాముడు, వేముల వెంకటసుబ్బయ్య, కూరాకుల బాపయ్య, గొర్ల వెంకటసుబ్బయ్య పలువురు బీసీలు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ కరపత్రాలు పంపిణీ

ఆగిరిపల్లి,నవంబర్ 11 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో సోమవారం సిపిఎం పార్టీ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ,ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజా పోరు యాత్రలో భాగంగా కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి. రాజు, సత్తు కోటేశ్వరరావు, శివ నాగరాజు, గోపాలరావు, నరేష్, ఉళక్కయ్య, సుభాకరరావు, స్టాలిన్ తదితరులు ఉన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి కృషిచేయండి

● జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 123 అర్జీలు. ● జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా.

విజయవాడ,నవంబర్ 11 (వార్తాప్రభ) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సత్వర పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ ందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా.. డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహంతో కలిసి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని.. అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 123 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ-48, పోలీస్-19, ఎంఏయూడీ-13, వైద్యఆరోగ్యం-5, మార్కెటింగ్-5, విద్య-5, పంచాయతీరాజ్-4, గృహనిర్మాణం-3, ఉపాధికల్పన-3, పౌర సరఫరాలు-2, ఆర్ అండ్ బీ-2, డీఆర్‌డీఏ-2, మైన్స్ అండ్ జియాలజీ-2, ఏపీసీపీడీసీఎల్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఎన్‌సీ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమం, సహకార, సర్వే, వ్యవసాయం, దేవాదాయ, సాంఘిక సంక్షేమం, పరిశ్రమల శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ అందింది. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్

పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి) వైరా, వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 10వ జోనల్ స్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్ - 2024ను రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు వారితో పాటు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు ముందుగా జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా జాతీయ జెండా, ఒలంపిక్స్, జోనల్ క్రీడా పథకాలను మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ లు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 4 రోజుల పాటు జరిగే జోనల్ స్థాయి క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ చూపాలని, సంక్షేమ గురుకులాలు భవిష్యత్తులో ఇంటిగ్రేటెడ్ గురుకులాలుగా మరింత నాణ్యమైన, విద్యార్థికి అవసరమైన నైపుణ్యాల్ని అందిస్తామన్నారు. గురుకులంలోని ప్రతి విద్యార్థి చదువుతో పాటు సర్వతో ముఖాభివృద్ధికి అవసరమైన క్రీడలు, సాంస్కృతిక నైపుణ్యాల పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, తదితరులు హాజరయ్యారు.

ఉత్సాహంగా డాక్టర్ బి.ఎస్ రావు క్రికెట్ పోటీలు

నాలుగో రోజు ఎలక్ట్రిసిటీ జట్టు విజయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)నవంబర్ 11:కొత్తగూడెం, డాక్టర్ బి.ఎస్.రావు ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా ఐఐపి డిపార్ట్మెంటల్ క్రికెట్ టోర్నమెంట్ నాలుగో రోజు కొనసాగుతున్నాయి కొత్తగూడెం ప్రకాశం మైదానంలో సోమవారం మీడియా -1 జట్టు మరియు ఎలక్ట్రిసిటీ జట్టు మధ్య పోటీ నిర్వహించారు. తొలుత టాస్ గెలిచిన మీడియా-1 జట్టు బ్యాటింగ్ ఎంచుకొని, నిర్ణీత 20 ఓవర్లలో 165/7 పరుగులు చేసి,166 పరుగుల విజయ లక్ష్యాన్ని ఎలక్ట్రిసిటీ జట్టు ముందు ఉంచింది.అనంతరం బ్యాటింగ్ చేసిన ఎలక్ట్రిసిటీ జట్టు 19 ఓవర్లలో 166/5పరుగులు సాధించి విజయ బావుటా ఎగురవేసింది .మీడియా-1 జట్టు నుంచి సంసాన్ (39), రాజేష్ (38) ఇమ్రాన్ షేక్ (28) అత్యధిక పరుగులు చేశారు. ఎలక్ట్రిసిటీ జట్టు నుంచి జి. కృష్ణ (69),కృష్ణారావు(42)అత్యధిక పరుగులు అందించి జట్టు విజయానికి కృషి చేశారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన జి.కృష్ణకు ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోచ్ సన్నీ శోబస్, జాన్సన్ డేవిడ్(బాబు),ఆర్గనైజర్ మడికంటి నవీన్,పెద్దపల్లి కిరణ్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.ఎంపైర్లుగా పి.భార్గవ్,కిరణ్ వ్యవహరించారు.

విద్య ద్వారానే దేశంలో సమూల మార్పులు!!

నవభారత నిర్మాణంలో యువకులదే కీలకపాత్ర
బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం
2లక్షలతో గదులకు గ్రిల్స్, ప్రింటర్, సౌండ్ సిస్టం అందించడం ప్రశంసనీయం
మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్

పెద్దపల్లి/ రామగుండం: నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)విద్య ద్వారానే దేశంలో సమూల మార్పులు కలుగుతాయి అని అన్నారు మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్. ఈ మేరకు సోమవారం రామగుండంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బెస్ట్ రన్నర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ చైర్మన్ దామోదర్ హాజరై మాట్లాడారు. నవభారత నిర్మాణంలో యువకులదే కీలకపాత్ర అని తెలిపారు. బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యమై రెండు లక్షల రూపాయలతో తరగతి గదులకు గ్రిల్స్ ఏర్పాటు చేశారని, అలాగే పాఠశాల కోసం ప్రింటర్, సౌండ్ సిస్టం అందించడం అభినందనీయమని అన్నారు. సమాజ సేవలో ముందుండే అసోసియేషన్ సభ్యులను ఈ సందర్భంగా ప్రశంసించారు దామోదర్. కార్యక్రమంలో అసోసియేషన్ నిర్వాహకులు కోలేటి సతీష్, శంకర్, సదానందం, నాగరాజు, కోలేటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష దీపోత్సవ ఏర్పాట్లను పరిలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...

బెల్లంపల్లి నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)బెల్లంపల్లి పట్టణం నంబర్ 2 గ్రౌండులో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష దిపోత్సవ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన.కాంగ్రెస్ పార్టీ నాయకులు మత్తమరి సూరిబాబు నాతరి స్వామి,గెల్లి జయరాం,సిలివేరి సత్యనారాయణ, మహమ్మద్ నహీం,గంధం రమేష్, బండి రాము యాదవ్, ముని మందుల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రత్నం రాజన్న, మహమ్మద్ తదితరులు ఉన్నారు..

చిరు వ్యాపారులకు అండగా "నిరసన దీక్ష"!!

- **"అభయ హస్తం" అని చెబుతూనే కూల్చివేతలు**
- **గందరగోళ పనులతో ఎవరికి స్వలాభం?**
- **ముందస్తు ప్రణాళిక లేని చర్యలు దేనికి సంకేతం**
- **పాట్ట కొట్టి చేసే అభివృద్ధిని అడ్డుకుంటాం**
- **అన్ని వర్గాల ప్రజల వెన్నెముక బిఆర్ఎస్ పార్టీ**
- **రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)చిరు వ్యాపారులకు అండగా "నిరసన దీక్ష" చేపట్టినట్లు వివరాలను తెలిపారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేఎస్ కార్యాలయం ఆవరణలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులతో కలిసి నిరసన దీక్ష చేపట్టారు మాజీ ఎమ్మెల్యే. ఈ సందర్భంగా చందర్ నిరసన దీక్షలో కూర్చుని కాంగ్రెస్ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. "అభయ హస్తం" అని చెబుతూనే కూల్చివేతలు ఎందుకు కొనసాగిస్తున్నారని, గందరగోళ పనులతో ఎవరికి స్వలాభం అని, ముందస్తు ప్రణాళిక లేని చర్యలు దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పొట్ట కొట్టి చేసే అభివృద్ధిని ప్రజాక్షేత్రంలో అడ్డుకుంటాం అని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజల వెన్నెముకగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ, మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో ప్రశ్నిస్తూనే ఉంటుంది అని హెచ్చరించారు. నిరసన దీక్షలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా రక్షణ పోలీస్ డ్యూటీ!!

- **అమ్మాయిలు, మహిళలు ధైర్యంగా తమ ఇబ్బందులను ఫిర్యాదు చేయాలి**
- **తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి**
- **రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి) ప్రజా రక్షణ పోలీస్ డ్యూటీ అని తెలియజేశారు రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు సోమవారం సిపి కార్యాలయంలో షీ టీం సంబంధిత వాల్ పోస్టర్లను విడుదల చేసి పోలీస్ కమిషనర్ మాట్లాడారు. అమ్మాయిలు, మహిళలు తను చదువుకునే చోట, పనిచేసే స్థలంలో, సోషల్ మీడియాలో వేధింపులకు గురి అయితే ధైర్యంగా తమ ఇబ్బందులను పోలీసులకు ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల పైన ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తు సక్రమంగా ఉండే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100, షీ టీం నంబర్ 6303923700 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్చార్జి ఎస్ఐ హైమ, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ షీ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు నేత మామిడి సోమయ్య పై తప్పుడు ప్రచారం

- **-సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి**
- **-సైబర్ క్రైం డీసీపీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టు నేతలు**

కుత్బుల్లాపూర్ నవంబర్ 11 (వార్తాప్రభ) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) పైన,అదే విధంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ, బ్రోచర్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పెట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, రాజశేఖర్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు తదితరులు హైదరాబాద్ లో సైబర్ క్రైం డీసీపీ కవిత ను కలిసి ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో జర్నలిస్టుల సమస్యలపై పనిచేస్తున్న తమ సంఘం మీద, అదేవిధంగా మూడున్నర దశాబ్దాలుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పై

కొందరు వ్యక్తులు లేనిపోని అభండాలు వేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తమ సంఘం జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన యూసుఫ్ కు సంబంధించిన ఒక అక్రమ కేసు విషయంలో ఇటీవల తాము రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) మహేష్ భగవత్ ను కలిసిన ఫోటో, యూసుఫ్ క్రిమినల్ అంటూ ఫోటో మార్ఫింగ్ చేసి పలు తప్పుడు ఆరోపణలతో బ్రోచర్ ను సృష్టించారని, దానిని సోషల్ మీడియాలో పెట్టి రాష్ట్రవ్యాప్తంగా వైరల్ చేశారని వారు ఆరోపించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పై తప్పుడు ఆరోపణలతో సోషల్ మీడియాలో బ్రోచర్ ట్రోల్ చేసి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన వ్యక్తులను వెంటనే గుర్తించి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, దీని వెనుక ఎవరి కుట్ర ఉందో బయటపెట్టాలని వారు సైబర్ క్రైం డీసీపీని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా, తన్నీరు శ్రీనివాస్, ఈ. చంద్రశేఖర్, జగదీష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే. పాండురంగారావు, మాజీ నేషనల్ సభ్యులు పద్మనాభరావు, కంతేటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పాపిరెడ్డి నగర్ బస్తీ అభివృద్ధికి శక్తి వంచనతో అహర్నిశలు కృషి చేస్తా.

కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి

కూకట్ పల్లి,నవంబర్ 11(వార్తాప్రభ):కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి శక్తి వంచనతో ఆదర్శమైన బస్తీగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని బస్తీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు . స్థానిక ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు సోమవారం బస్తీలోని బి..బ్లాక్ 13, 21 తో పాటుగా సి..బ్లాక్ 15 లలో ప్రారంభించిన సిసి రోడ్ నిర్మాణ పనులను బస్తి నేతలతో కలిసి చంద్రారెడ్డి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా అభివృద్ధిలను పూర్తి చేసి సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా చంద్రారెడ్డి తెలిపారు. అదే విధంగా సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టే సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు బస్తీ ప్రజల సహకరించాలని చంద్రారెడ్డి సూచించారు. బస్తీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మౌలిక వనరులను ఏర్పాటు చేయిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, సంబంధిత అధికారులకు బస్తీ ప్రజల తరపున చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆర్. భగవంతు రెడ్డి, నరసింహులు

ముదిరాజ్, ధర్మారావు, తాటి కిరణ్ , చంద్రయ్య, శేఖర్ రెడ్డి, రాజయ్య, వి. యాదవ రెడ్డి , మల్లేష్ మేస్త్రి, వనం ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, ఎస్.యాదగిరి జైపాల్ రెడ్డి జి వసంత రెడ్డి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సి.ఏం.కేసీఆర్ ను కలిసిన యువజన నాయకులు కార్తీక్ రావు

కూకట్ పల్లి,నవంబర్11(వార్తాప్రభ):తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను తన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం నాడు, శేర్లింగంపల్లి బిఆర్ఎస్ యువజన నాయకులు కార్తీక్ రావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పలు అంశాల గురించి వారితో చర్చించడం జరిగింది.

వార్తా ప్రభ
హైదరాబాద్

ధర్మశాస్త్రతో అన్నార్తుల ఆకలి తీర్చే భాగ్యం!!

- **అంబేద్కర్ ఆశయాల మేర ప్రతి సంవత్సరం అన్నదానం**
- **గరీబోడి కడుపు నింపే చేతులన్నింటికీ శతకోటి వందనాలు**
- **జైపూర్ ఎస్ఐ గాలిపెల్లి నాగరాజు**

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి) ధర్మశాస్త్రతో అన్నార్తుల ఆకలి తీర్చే భాగ్యం కలగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు జైపూర్ ఎస్ఐ గాలిపెల్లి నాగరాజు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని పోచమ్మ మైదానంలో శ్రీ ధర్మ శాస్త్ర నిత్యాన్నదాన వేదిక పునఃప్రారంభమైన నాలుగవ రోజున ఎస్సై దంపతులు అన్నదాతలుగా వ్యవహరిస్తూ పేదల కడుపు నింపారు. ఈ సందర్భంగా దంపతులు వారి కుమారుడు పేదవాళ్ళకి అన్నం వడ్డించి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మీడియాతో మాట్లాడుతూ..... అంబేద్కర్ ఆశయాల మేర ప్రతి సంవత్సరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవసేవే మాధవసేవ అని నమ్మే నేటి సమాజంలో గరీబోడి కడుపు నింపే చేతులన్నింటికీ శతకోటి వందనాలు అని అన్నారు. సంపాదించిన దానిలో సమాజం కోసం ఖర్చు చేయడంలో వెలకట్టలేని ఆనందం దాగి ఉందని తెలిపారు. శ్రీధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక నిర్మించి 20 ఏళ్లకు పైగా ఎందరో అన్నార్తుల ఆకలి తీర్చుతున్న కౌటం బాబు గొప్ప మానవతా హృదయులు అని అభినందించారు.

నాణ్యతలో నో కాంప్రమైజ్!!

- **త్వరితగతిన కాంప్లెక్స్ పూర్తి చేయాలి**
- **అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే, మేయర్**
- **20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్**

పెద్దపల్లి/ రామగుండం: నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి) నాణ్యతలో నో కాంప్రమైజ్ అని స్పష్టం చేశారు రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు సోమవారం రామగుండం రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మాణం అవుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... త్వరితగతున పనులను పూర్తి చేసి ప్రజలకు వ్యాపారస్తులకు షాపింగ్ కాంప్లెక్స్ వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి అని అన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మేయర్ అనిల్ కుమార్ లకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

సివరేజ్ లైన్స్ మరమ్మతులు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా చూడండి.

- మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి, నవంబర్11(వార్తాప్రభ):శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో నెలకొని ఉన్న సమస్యల గురించి వాటర్ వర్క్స్ బోర్డు జనరల్ మేనేజర్ హెచ్ ఎండబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి ప్రభాకర్ నీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ డివిజన్లో సివరేజ్ లైన్స్ ఈనాడు కాలనీ, విశాల్ టవర్స్ లో నుండి కూకట్పల్లి స్మశాన వాటిక మెడికల్ సొసైటీ వరకు, వివేకానంద నగర కాలనీలో, రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, కుమ్మరి బస్తీ, వివి నగర్ కాలనీ అపార్ట్మెంట్స్ లలో తరచుగా మురుగునీరు రోడ్డు మీద పొంగి ప్రవహిస్తుంది కావున వీలైనంత తొందరలో లైన్స్ చేంజ్ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

బీజేపీకి బీపీ పెంచుతున్న ఎస్పీ...యూపీలో డైరెక్ట్ వార్ !

బీజేపీ ఆశలకు ఒక ప్రాంతీయ పార్టీ గండి పెడుతోంది అని అంటున్నారు. బీజేపీ పంచ ప్రాణాలు ఉత్తర ప్రదేశ్ అనే చెప్పాలి. ఆ మాటకు వస్తే కేంద్రంలో అధికారంలోకి రావాలని చూసే ప్రతీ రాజకీయ పార్టీకి గుండె కాయ లాంటిది యూపీ. దేశంలో 80 లోక్ సభ సీట్లు అక్కడే ఉన్నాయి. మ్యాజిక్ ఫిగర్ 272ని చేరుకోవాలంటే అందులో నాలుగవ వంతు సీట్లు ఒక్క యూపీ నుంచే తీసుకోవడం ద్వారా అధికారానికి దగ్గర దారులు వెతుక్కోవచ్చు.బీజేపీ విషయం తీసుకుంటే 2014, 2019లలో అలాగే నూటికి ఎనభై శాతం ఎంపీ సీట్లు యూపీ నుంచి తీసుకుంది. కానీ 2024లో మాత్రం సీన్ రివర్స్ అయింది. మొత్తం 80 సీట్లలో బీజేపీకి 33 మాత్రమే దక్కాయి. అంతకు ముందు వచ్చిన 62 సీట్లలో సగానికి సగం అయ్యాయి. అదే 2019లో కేవలం 5 సీట్లు మాత్రమే వచ్చిన ఎస్పీ సీట్లు 37కి ఎగబాకాయి. కాంగ్రెస్ కి ఆరు ఎంపీ సీట్లు వచ్చాయి. ఇక ఓటు షేర్ తీసుకుంటే బీజేపీకి 41.37 శాతం వచ్చింది. ఎస్పీకి 33.59 ఓటు షేర్ దక్కింది. కాంగ్రెస్ కి 9.46 శాతం వచ్చింది. ఇండియా కూటమిగా తీసుకుంటే ఎన్డీయే కూటమితో పోటా పోటీగా ముందుకు వచ్చేశారు.దాంతో బీజేపీకి కేంద్రంలో మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సరిపడా సీట్లు దక్కలేదు. ఏకంగా ముప్పయి ఎంపీ సీట్లలో కోత పడింది. మిత్రులతో కలసి మోడీ మూడవసారి ప్రధాని కావడానికి యూపీలో పడిన గండి ప్రధాన కారణం. అక్కడ ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కి నానాటికీ ఆదరణ పెరుగుతోంది. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం మీద యాంటీ ఇంకెంబెన్సీ కూడా ఎస్పీ ఘన విజయానికి కారణం అయింది అని అంటున్నారు.దీంతో 2026లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా ఎస్పీ అధికారంలోకి వచ్చి అఖిలేష్ యాదవ్ సీఎం అవుతారని అంటున్నారు. ఆయన కనుక సీఎం అయితే 2029లో షెడ్యూల్ ప్రకారం జరిగే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీ నుంచి మరింత దెబ్బ పడుతుందని లెక్కలు ఉన్నాయి. దాంతో యూపీ అసెంబ్లీ ఎన్నికలను ముందే జరపకుండా జమిలి ఎన్నికల ప్రతిపాదనను తీసుకుని రావడం వెనక మాస్టర్ ప్లాన్ ఉందని అంటున్నారు.అంటే 2027 మొదట్లో దేశంలో జమిలి ఎన్నికలకు తెర తీయడం ద్వారా యూపీలో కూడా అదే ఊపులో మరోసారి అధికారం దక్కించుకుని కేంద్రంలో నాలుగవ సారి గెలవాలన్నది బీజేపీ ఆలోచన అని అంటున్నారు. ఇక చూస్తే కనుక యూపీలో ఎస్పీని ఎలా కట్టడి చేయాలన్న ఒకే ఒక పొలిటికల్ మిషన్ తో బీజేపీ అక్కడ పనిచేస్తోంది.గత నాలుగైదు నెలలుగా యూపీలో బీజేపీ ప్రభుత్వం ఎస్పీ విషయంలో చాలా గట్టిగానే టార్గెట్ చేస్తోంది అని అంటున్నారు. ఇదిలా ఉండగా లేటెస్ట్ గా యూపీ సీఎం ఆదిత్యనాథ్ అయితే ఎస్పీ మీద అఖిలేష్ యాదవ్ మీద గట్టిగా విరుచుకుని పడ్డారు.ప్రతీ నేరస్తుడు ఎస్పీలోనే పుడుతున్నారని ఆయన తీవ్రమైన వ్యాఖ్యలే చేశారు. నేరగాళ్లకు రేపిస్టులకు అఖిలేష్ యాదవ్ సీఈవో అని కూడా సంచలన కామెంట్స్ చేశారు. అంతే కాదు అఖిలేష్ యాదవ్ తరచూ చెప్పే పీడీపీ అంటే వెనకబడిన దళిత, అల్పసంఖ్యాయ వర్గాలు కానే కాదని పీడీపీ అంటే ప్రోడక్షన్ హౌస్ ఆఫ్ దంగై ఆపరాధీ అని వ్యాఖ్యనించారు. అంటే నేరగాళ్ళు అపరాధులను తయారు చేసేది ఎస్పీ అని ఆయన దుయ్యబెట్టారు అన్న మాట.యూపీలో కతేహరీ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. అక్కడ ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన ముఖ్యమంత్రి యోగి ఎస్పీ నేతలు నేరస్తులకు మద్దతుగా ఉంటున్నారు అని విమర్శించారు. ఆడపిల్లలు ఎస్పీ నేతలను చూస్తే భయపడుతున్నారని కూడా ఘాటు వ్యాఖ్యలే చేశారు. కేంద్రంలో యూపీలో ఉన్న బీజేపీ డబుల్ ఇంజర్ సర్కార్ నేరస్తుల ఆటకట్టిస్తుందని ఆయన స్పష్టం చేశారు. మొత్తానికి యూపీలో ఎస్పీని కట్టడి చేయడానికి బీజేపీ గట్టి పట్టుదలతో పనిచేస్తోంది అని అర్ధం అవుతోంది అంటున్నారు. మరి ఎస్పీ దీనికి పవర్ ఫుల్ రిటార్ట్ ని రెడీ చేసే ఉంటుంది. చూడాలి మరి యూపీ పాలిటిక్స్ ఏ మలుపు తిరుగుతుందో.

విద్యుత్ షాక్ తో తాపీ మేస్త్రి మృతి

మచిలీపట్నం నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి) మచిలీపట్నం సోమవారం మూడో డివిజన్ పలందపాలెం లో కూలి పనులు చేసుకునే తాపీ మేస్త్రి తటవర్తి నరసయ్య(26) తాపీ పని చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్ హై టెన్షన్ వైరు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సొంత గ్రామం గూడూరు మండలంలోని కోకనరాయణ పాలెం గ్రామం. నరసయ్య మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒక్కసారిగా కోకనరాయణ పాలెం గ్రామం శోకసముద్రంలో మునిగింది.నూతన భవనం తాపీ పనులను చేపిస్తున్న యజమాని ఇంటి వద్ద కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. మృతుడు కుటుంబానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం స్థానిక నాయకులు అండగా నిలిచారు. ఇంటి యజమాలతో సంప్రదింపులు జరిపి పేదరికంలో ఉన్న మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిలకలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్(చిన్ని)ని మర్యాదవ్వకంగా కలిసిన డూండి రాకేష్

● డూండీ రాకేష్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యాధర పురం ఆర్టీసీ బస్ డిపో ఎదురుగా డూండి రాకేష్ ప్రత్యేకంగా కార్యాలయం ("పశ్చిమ లో పాగా")ఏర్పాటు చేసిన మరుసటి రోజే తనకు ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ ఛైర్మన్ గా నియమించడం తో డూండి రాకేష్ తన ఆనందాన్ని హితులతో, సన్నిహితులతో పంచుకొంటున్నారు. ఈ క్రమంలో తొలుత డూండీ రాకేష్ కు ఎంతో అండదండలు గా నిలిచిన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ని స్వయంగా కలిసి ఆయన ఆశీస్సులు పొందారు. డూండి రాకేష్ కి ఎమ్ పి కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ను డూండీ రాకేష్ మర్యాద పూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా డూండీకి అభిందనలు తెలపటంతో పాటు పార్టీతో పాటు ప్రజలకి మరింత సేవ చేసి రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కష్ట కాలంలోనూ పార్టీని అంటి పెట్టుకుని చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసేందుకు డూండీ రాకేష్ తన వంతు కృషి చేశాడని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులు వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తుంటే ఆ సమస్యలపై పోరాటం చేస్తూ.. వ్యాపారవర్గాలను ఏకం చేయటంలో కీలకపాత్ర పోషించాడన్నారు. తనకి అభినందనలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ కు డూండీ రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

అటవీశాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా.....

అమరవీరుడు దివంగత కీర్తిచక్ర పందిళ్లపల్లి శ్రీనివాస్ కి ఘన నివాళులు

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యాధరపురం లో ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ.శేషగిరిరావు ఆధ్వర్యంలో అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా తెలుగు తేజం, కర్ణాటక క్యాడర్ ఐ.ఎఫ్.ఎస్ అధికారి, భారత అత్యున్నత పురస్కార గ్రహీత కీర్తి చక్ర దివంగత పందిళ్ళపల్లి శ్రీనివాస్ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ శేషగిరిరావు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్ని గడగడలాడించిన ఏనుగు దంతాలు, గంధపు చెక్కలు స్మగ్లర్ వీరప్పన్ ను అధికార బలంతో కాకుండా ఆ ప్రాంతంలోని వెనుకబాటుతనాన్ని వీరప్పన్ కు సహకరిస్తున్న ప్రజలకు రోడ్లు, వైద్యం, విద్య లాంటి అనేక సౌకర్యాలను కల్పించి, ఆ ప్రాంతం వారి ఆరాధ్య దైవమైన మరియమ్మ దేవస్థానాన్ని తన సొంత నిధులతో నిర్మించటమే కాకుండా ,వారి ఉపాధి కొరకు కుటీర పరిశ్రమల ఏర్పాటు చేసి అభివృద్ధికి నిరంతరం కృషి చేసి, వారిని స్మగ్లింగ్ వైపు నుంచి వీరప్పన్ కు సహకరించకుండా కట్టడి చేసి అరెస్ట్ చేసిన మొట్టమొదట అధికారి పందిళ్ళపల్లి శ్రీనివాస్ చరిత్ర ను గుర్తు చేశారు. ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఆ ప్రాంత ప్రజలు ఆ మరియమ్మ దేవస్థానంలో శ్రీ పందిళ్ళపల్లి శ్రీనివాస్ విగ్రహాన్ని పెట్టి పూజిస్తున్నారంటే, ఆయన ఆ ప్రాంతానికి చేసిన కృషి ఎంతో అమోఘం, నేడు అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నేను అటవీ శాఖ తీసుకోవటానికి స్ఫూర్తి పందిళ్ళపల్లి శ్రీనివాస్ అనే చెప్పటం శ్రీనివాస్ పనితీరుకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవానిపురం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదాల తిరుపతిరావు యాదవ్, జనసేన నగర సహాయ కార్యదర్శి టీ. మురళీకృష్ణ, టీ.పూర్ణయ్య,పి.వెంకటేశ్వరరావు, పోతిన రాంబాబు, ఎం.శ్రీనివాస్, రవికుమార్, తదితరులు పాల్గొని శ్రీనివాస్ కి నివాళులర్పించారు.

వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలను పరామర్శించిన పేర్ని నాని.

మచిలీపట్నం నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)బీసీ ,మైనార్టీ కుటుంబలలోని యువకులను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేస్తుందని కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సోమవారం అక్రమంగా అరెస్ట్ చేసిన వైసీపీ కార్యకర్తలను మచిలీపట్నం సబ్ జైల్లో వైయస్సార్సీపి పార్టీ సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రిమాండ్ కి పంపిన గుడ్లవలేరు చెందిన నక్కిన శ్యామ్, కాజా అనే ఇద్దరు వ్యక్తులను పేర్ని నాని పరామర్శించి యువకులకు ధైర్యం చెప్పారు. అనంతరం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు వివాదంపై అనుచిత పోస్టులు చేశారని వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించడం దారుణం అన్నారు. రెండు పేపర్లు 10 టీవీ ఛానల్లో జగన్ పై అసత్య ప్రచారం చేస్తే అబద్ధం నిజమైపోదు అని కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.ఆర్థికంగా వెనుకబడిన నేత కుటుంబాల పిల్లలపై కూటమి ప్రభుత్వం పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతుందని, కృష్ణాజిల్లా పోలీసులు ఐదు రోజుల క్రితం అరెస్టు చేసి చిత్రహింసలకు పాల్పడుతూ భౌతికంగా దాడులు చేశారని సదరు విషయాన్ని జడ్జికి చెప్తే మీ తల్లిదండ్రులను పై అక్రమకేసులు బనాయిస్తామని పోలీసులు బెదిరింపులకు పాల్పడ్డారని అన్నారు. కష్టపడి కుటుంబాన్ని పోషించే పిల్లలు వీరు. ఈలాంటి వారే కదా కూటమి ప్రభుత్వం లో ఉన్న నాయకుల పిల్లలు కూడా అన్నారుపవన్ కళ్యాణ్ డీజీపీని బెదిరించవచ్చు? ఐజి ని బెదిరించవచ్చు? రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా యువకులు నిజం మాట్లాడితే వారిపై అక్రమ కేసులు ఏంటి అని సూటిగా ప్రశ్నించారు సోషల్ మీడియాలో విష ప్రచారానికి తెరలేపింది కూటమి ప్రభుత్వమే అని వైసిపి నాయకుల భార్యలపై తెలుగుదేశం, జనసేన, బిజెపి వారు సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులను పెడుతుంటే రాష్ట్ర డిజిపి వారిని అరెస్టు చెయ్యలేదు ఎందుకంటూ మండిపడ్డారు. సీప్లేన్ విమానాల వల్ల రాష్ట్ర ప్రజలకు వచ్చే ప్రయోజనం శూన్యం అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా మర్చిపోయారు. వైఎస్ఆర్సిపి పార్టీని రాజకీయంగా నామరూపాలు లేకుండా , మనుగడ లేకుండా చేయాలని పోలీసులను ఉసిగొల్పుతున్నారు. డ్రోన్ షోలతో రాష్ట్రానికి వరిగేదీ ఏంటో కూటమి ప్రభుత్వంలోని నాయకులు ప్రజలకు చెప్పాలన్నారు. జగన్ 17 మెడికల్ కళాశాలు కట్టించారు అంతకన్నా ఎక్కువ కట్టిద్దాం అని జగన్ ఫ్రీజ్ రియంబర్స్మెంట్ ఇచ్చారు అంతకన్నా విద్యార్థులకు ఎక్కువ ఇద్దం అని అన్నట్టు పరిపాలన ఉండాలి కాని కూటమి ప్రభుత్వం ప్రజా పాలన గాలికి వదిలేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రజా సొమ్ముతో రామోజీరావు సంతాప సభ నిర్వహించి పేద ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారని చంద్రబాబును దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, పెడన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఉప్పల రమేష్

అంజుమన్ ఇస్లామియా కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)మౌలానా అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విజయవాడ అంజుమన్ ఇస్లామియా కార్యాలయంలో సోమవారం జాతీయ విద్యా దినోత్సవ, మైనార్టీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజుమన్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువరానివి ఆయన దేశం కోసం చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిందే అని కొనియాడారు. అంజుమన్ గౌరవాధ్యక్షులు హబీబుర్రహ్మాన్ మాట్లాడుతూ అంజుమన్ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవం మరియు మైనార్టీ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా జరుగుతుందని యువత మౌలానా ఆజాద్ చూపించిన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం మౌలానా త్యాగాలు మరువరానివని పేర్కొన్నారు. అంజుమను ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ అలహిలాల్ అల్ బలాగ్ పత్రికలు స్వాతంత్ర పోరాటంలో ముఖ్యమైన పాత్రను పోషించాయని ఒక పత్రికను ఆంగ్లేయ ప్రభుత్వం బ్యాన్ చేస్తే మరో పత్రిక ద్వారా మౌలానా ఆజాద్ అప్పటి భారత దేశ ప్రజల్లో చైతన్యాన్ని నూరిపోసారని కొనియాడారు. విద్యామంత్రిగా దేశానికి దశ దిశ ఆయన నిర్ణయించారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో షాహి మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖదీర్ ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మజిలీస్ నాయకులు ముస్లిం పెద్దలు షేక్ ఖమర్ అంజుమను ఉపాధ్యక్షులు ఇంతియాజ్ భాష షేక్ షకీల్ జాయింట్ సెక్రెటరీ ముస్లిం పెద్దలు షేక్ జబ్బార్, గోల్డ్ జీలాని , ఎండి వజీర్ షేక్ అజీజ్ అంజుమన్ మాజీ అధ్యక్షులు బషీర్ అహ్మద్ భాజీ ముస్తాక్ అహ్మద్ అమీర్జాన్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.ఇదిలావుండగా వెల్ఫేర్ అసోసియేషన్ వారు గత 15 సంవత్సరాలుగా నడుపుతున్న జనాజ వ్యాన్ ను సోమవారం అంజుమనే ఇస్లామియా కు అప్పగించడం జరిగింది. అంజుమన్ ఇస్లామియా చేస్తున్న సామాజిక సేవలను దృష్టిలో పెట్టుకొని ఈ వ్యాను అంజుమన్ అప్పగించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

"ఇంటింటి సర్వేను పర్వేక్షించిన" అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి

అడ్డగూడూరు: నవంబర్ 11 (వార్త ప్రభ)యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని రేపాక(డి) గ్రామంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను రెవిన్యూ డివిజనల్ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఎనిమినేటర్లు ఏ విధంగా వివరాలు సేకరిస్తున్నారు . ఎలా ఫారాలు నింపుతున్నారని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను అన్ని వివరాలు సేకరించాలని సూచించారు. రేపాక గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అడ్డగూడూరు తహసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి, 2025 టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్ లిస్ట్ జాబితాను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన ధాన్యం గ్రేడ్ ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు, అదేవిధంగా సన్న రకంధాన్యానికి అదనంగా 500 రూపాయలు బోనస్ చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తాలు, మట్టి లేకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శేషగిరిరావు, మండల ప్రత్యేక అధికారి కృష్ణ, ఎంపీడీవో శంకరయ్య,వ్యవసాయ అధికారి పాండురంగ చారి, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ ఉపేందర్, ఎంపీ ఓ ప్రేమలత, ఎంఈఓ సరిత, ఏ పి ఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 53వ డివిజన్ లోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉర్దూ స్కూల్ లో సోమవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.తొలుతఆజాద్ చిత్రపటానికి ఓల్డ్ ట్రాక్టర్ స్పోర్ అసోసియేషన్ అధ్యక్షుడు చానె బాషా, డ్రై ఫిష్ అసోసియేషన్ సెక్రటేరి అబ్దుల్ రఫీ మెహబూబ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పిల్లలకు కేక్, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ వుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర్ , సమీర్ , రెహమాన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

అసలే కార్తీక మాసం... ఆపై ఆదివారం.... ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన దుర్గమ్మ భక్తులు

దుర్గ గుడి ఈ ఓ కే ఎస్ రామారావు, వన్ టౌన్ సి ఐ గుమ్మడి గురు ప్రకాష్ చర్చలు

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) రాష్ట్రంలో తిరుమల తిరుపతి వెంకన్న దేవస్థానం తరువాత భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అతిపెద్ద దేవస్థానంగా ఉన్న బెజవాడ కనకదుర్గమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. దాంతో ఆదివారం ఇటు దేవస్థానం అధికారులు, అటు పోలీసులు తమ తమ పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఏర్పాట్లు గురించి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గుమ్మడి గురుప్రకాష్ గారితో ఆలయ ఈవో కె ఎస్ రామారావు ఆలయ ప్రాంగణంలో చర్చించారు. కార్తీక మాసంలో దేవాలయానికి వచ్చే భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఇప్పటివరకు శని, ఆది, సోమవారాల్లోనే భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.కానీ కార్తీక మాసంలో శివ భక్తులు భారీగా ఇంద్రకీలాద్రిపై పోటెత్తుతారు.అందుకే రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సి ఐ గుమ్మడి గురు ప్రకాష్, ఆలయ ఈ ఓ కే ఎస్ రామారావు తగిన చర్యలకు సిద్ధమయ్యారు.

బెజవాడ రాజారావు హైస్కూలులో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)నేటి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలక మైందని విద్యా ధరపురం బెజవాడ రాజారావు హైస్కూలు కర స్పాండెంట్ బెజవాడ రాజారావు పేర్కొన్నారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో రాజారావు మాట్లాడుతూ విద్యావ్యాప్తిలో 45% కీలక పాత్ర పోషిసున్న ప్రైవేటు విద్యా సంస్థల ఉపాధ్యాయులను కూడా ప్రభుత్వమిచ్చే ఉత్తమ ఉపాధ్యాయ ' అవార్డులకు ఎంపిక చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి ప్రకాష్, ప్రిన్సి పాల్ లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీగా సురేష్ కుమార్ రెడ్డి

మచిలీపట్నం నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి) ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా మచిలీపట్నం మహిళ పోలీసు స్టేషన్ డీఎస్పీ గా యన్ సురేష్ కుమార్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతం లో పోలవరం డిఎస్పీగా విధులు నిర్వహించారు. కుటుంబ కలహాల తో మహిళా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులకు ఇరు వర్గాలకు న్యాయం చేస్తామని, బాధితులకు అండగా ఉంటామని అన్నారు. భార్యాభర్తలకు ఇరువురికి మధ్యమర్గం గా చట్టపరిదధిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని అన్నారు. మహిళా రక్షణకు మహిళా పోలీస్ స్టేషన్ లో సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.

మచిలీపట్నం ప్రాంతంలో భారీగా పేకాటలు

మచిలీపట్నం నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి) మచిలీపట్నం పేకాట రాయుళ్ళ నగర పరిసర ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో కొన్ని ప్రాంతాలను పేకాట అడ్డాగా మార్చుకొని లక్షల్లో బెట్టింగులకు పాల్పడుతున్నారు. డబ్బుపై వ్యామోహంతో పేకాట లాంటి చీకటి వ్యాపారాన్ని నిర్వహిస్తు ప్రతిరోజు లక్షలు గడిస్తున్నారు. సాధారణ సమయంలో ఆ పార్టీ ఈ పార్టీ అంటూ గొప్పలు చెప్పుకునే కొంత మంది వ్యక్తులు పేకాట సమయం లో మాత్రం పార్టీలకతీతంగా ఆట ను నిర్వహించడం గమనార్హం. నగరంలో డంపింగ్ యార్డ్ సమీపంలో ప్రతిరోజు రాత్రి సమయంలో పేకాట నిర్వహిస్తూ చుట్టుపక్కల మహిళలకు ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారు. ఇంటిలో ఉన్న డబ్బులు తీసుకొని వెళ్లి పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకొని ఇంటి ఇల్లాలు కన్నీటి కి కారణమవుతున్నారు. రాత్రికి రాత్రే అధిక లాభాలు తీసుకొచ్చే పేకాట వ్యసనం కొంతమందికి సగటు వ్యాపారం గా మారింది. మచిలీపట్నం రూరల్ పరిసర ప్రాంతాల్లో గోకవరం గ్రామ పరిధిలో అర్ధరాత్రి సమయంలో లక్షల్లో బెట్టింగులు? నిర్వహిస్తున్నారు పేకాట వ్యాపార నిర్వాహకుడు. ఇతగాడికి ఇదే ముఖ్య, పక్క వ్యాపారాలుగా కొనసాగిస్తున్నాడు. ఓ గ్రామ సర్పంచ్ తో కలసి పేకాట వ్యాపారం లాభాలతో నిర్వహిస్తున్నారు. ఈ పేకాట నిర్వాహకులకు (

గోడ మీద పిల్లి) పోలీసులు అండదండలు ఉన్నాయి అని ఊహాగానాలు కూడా లేకపోలేదు. ఈ పేకాట కోరలలో చిక్కుకున్న పేద కుటుంబాలు చిద్రమైపోతున్నాయి. గతంలో చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో వేర్ హౌసింగ్ ఎదురుగా ఉన్న పరిసర ప్రాంతాలలో ఓ వ్యక్తి అప్పు చేసి పేకాటలో డబ్బులు పోగొట్టుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ విషయాన్ని బయటకు రానివ్వకుండా జాగ్రత్త పడ్డ సందర్భాలు కూడా లేకపోలేదు. ఆ ప్రాంతంలో పేకాట నిర్వాహకులకు అప్పటి,ఇప్పటి ఓ పోలీస్ కానిస్టేబుల్ వెన్నుదన్నులు ఉన్నాయి అని విశ్వసనీయ సమాచారం.బందరు పరిసర ప్రాంతాలలో నగరంలోని కొన్ని ప్రాంతాలలో పేకాట నిర్వాహణ పై పోలీసులకు సమాచారం ఉందా? లేక కప్పిపుచ్చుతున్నారా? ప్రతి విషయం ఎస్పీ కి సమాచారం చేరే లోగా మధ్యలో ఏమవుతుంది? స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ రిపోర్టులు ఇంతటి చీకటి వ్యాపారం పై డేగ కన్ను వేయడం లేదా? సామాన్య ప్రజల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఏది ఏమైనా పేకాట లాంటి వ్యసనం అధిక లాభాలు తెచ్చిపెట్టే చీకటి వ్యాపారాన్ని కొనసాగించకుండా అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎంతోమంది పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపాలి అంటే చీకటి లాంటి పేకాటను మచిలీపట్నం పరిసర ప్రాంతాల నుండి కూకటివేళ్లతో సహా పెకలించాలి.మచిలీపట్నం పరిసర ప్రాంతాలలో ఇంత జోరుగా పేకాట జరుగుతుంది అంటే పోలీసులకు తెలియకుండా ఉండదు అన్న అభిప్రాయం కలుగుతోంది.ఈ విషయం లో కొంతమంది పోలీసులకు మామూళ్లు ముట్టుతున్నట్లు తెలుస్తోంది.పేకాట ను అరికట్టడం లో పోలీసు అధికారులు కచ్చితమైన, కఠినమైన ఎటువంటి ఒత్తిడికి లొంగకుండా పేకాటను అరికట్టాలి

55 వ,డివిజనులో ఘనంగా భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ బాజీ బాబా

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 55వ డివిజన్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సోమవారం అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా ఎస్సీ ఎస్టి. బిసి.మైనారిటీ పశ్చిమ నియోజకవర్గ మైనారిటీ కార్పొరేటర్ షేక్ ఇర్ఫాన్ రాష్ట్ర నాయకులు షేక్ హయాత్ అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అబుల్ కలాం ఈ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారుఈ సందర్భంగా బాజీ బాబా మాట్లాడుతూ మౌలానా సౌదీ అరేబియాలో గల పవిత్రమైన మక్కా నగరములో జన్మించారు. భారత రత్న, భారత దేశానికి తోలి విద్యా శాఖ మంత్రిగా సేవలందించిన అబుల్ కలాం భారత దేశం కోసం అనేక సేవలు అందించారని లక్నోలో అలీ గడ్ యూనివర్సిటీ ని స్థాపించారని ఎన్నో త్యాగాలు చేశారని, స్వతంత్ర సమరయోధుడని అయన సేవలు చిరస్మరణీయమన్నారు. అబుల్ కలం లాంటి మహానీయులను అందరు గుర్తుపెట్టుకోవాలని అందరూ అతని అడుగుజాడల్లో నడిచి వారి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలన్నారు. అబుల్ కలాం మహనీయుల ఆశయాలు ఈ రాష్ట్రంలో ముందుకు తీసుకువెళ్లాలంటే అది కేవలం జగన్ మోహన్ రెడ్డి కే సాధ్యమని అన్నారు. భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఎనలేని సేవలందించారని, విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు చేశారన్నారు. అబుల్ కలాం ఆజాద్ బాటలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నడిచి విద్యా విధానంలో అనేక మహత్తరమైన కార్యక్రమాలు చేసినారని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పి శరత్ బాబు. సంగీత బాబు, ఏనుగుల సునీల్, పల్లె బాబు, అలీ రుద్రపాటి కుమార్, అబ్దుల్ ఘని, పైడాడ శ్రీనివాసరావు, నన్నం దుర్గ భవాని,ఆర్కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైను కలిసిన ఏపీ ఎంపీఏ నాయకులు

జగ్గయ్యపేట నవంబర్ 11 (వార్తప్రభ)పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్సై-1 గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జి రాజు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కళ్యాణం సూర్యప్రకాశరావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు యాదవ్

వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేసిన 51,53 వ,డివిజన్ కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్,మహదేవు అప్పాజీరావు

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 (వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 51 వ,డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్,53 వ,డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీరావు వైసీపీ కి అన్ని విధాలా బై బై చెప్పేశారు.వైసీపీ పార్టీలో సీనియర్ నాయకుల ధోరణి నచ్చకపోవడంతో ఒక్కసారిగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఏడుగురు కార్పొరేటర్లు వైసీపీ కి బై బై చెప్పారు.ఆ తరువాత వారిలో 39 వ,డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ బీజేపీ లో చేరిన విషయం తెల్సిందే. ఐతే వారిలో కొంతమంది రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరాలని ఇంతకాలం ఎదురు చూశారు.ఈ నేపథ్యంలో ఏ పార్టీలోకి చేరకుండా ఎదురు చూపులతోనే కాలం గడుపుతున్న వారిపై ఇటీవలే విమర్శలు బాణాలు ఎక్కుపైయ్యాయి.వాటికి సమాధానంగా సోమవారం 51 వ,డివిజన్ కార్పొరేటర్ రాజేష్,53 వ,డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీరావు మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్

పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తన రాజీనామా లేఖను పంపారు.ఈ లేఖలో వారు పేర్కొన్నా సారాంశం యధావిధిగా.....అయ్యామరుపిళ్ళ రాజేష్ అనే నేను నా వ్యక్తిగత కారణాల వలన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమికసభ్యత్వానికి మరియు విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేయుచున్నాను.నా రాజీనామాను తక్షణమే ఆమోదించవలసిందిగా కోరుచున్నాను.ఈ సందర్భంగా నాకు పార్టీలో అందించిన సహకారానికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.అని పేర్కొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

మచిలీపట్నం నవంబర్ 11 (వార్తాప్రభ ప్రతినిధి)మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్బోధించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారతరత్న జనాబ్ మౌలాన అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ జాతీయత, సమగ్రతలను పెంపొందించే విధంగా ఆజాద్ గొప్ప ఆలోచనలు, దూరదృష్టి గల మహోన్నత వ్యక్తి అని, ఆయన దేశానికి చేసిన సేవలు ముఖ్యంగా విద్యారంగానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఐఐటి వంటి జాతీయ ఉన్నత విద్యా సంస్థలు దేశంలో ఏర్పాటుకు ఆనాటి మౌలానా గొప్ప ఆలోచనలే కారణం అన్నారు. ఆయన తన ఇంటిలోనే చదివి 5 భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన మహనీయుడని, ఆజాద్ వంటి గొప్ప వ్యక్తుల గురించి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఆయన ఆలోచనలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, కవి, బహుభాషా కోవిదుడు, జాతిపిత గాంధీ మహాత్మునికి సన్నిహితుడు, ఆయనతోపాటు అనేకసార్లు జైలుకెళ్లిన స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినంగా నేడు మనం జరుపుకుంటున్నామని అన్నారు. విద్య శాఖ మంత్రిగా అనేక విద్యాసంస్కరణలు తెచ్చారని అన్నారు. అక్షరాస్యత పెంపునకు, 14 ఏళ్ల వరకు నిర్బంధ విద్య, వయోజన విద్యకు అద్యుడు అబుల్ కలాం అన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ మనదేశంలో వివిధ మతాలు, ప్రాంతాలు, భాషలు, జాతులను ఏకతాటిపై నిలపడానికి ఆజాద్ ఆనాడే బీజం వేశారని, దేశం విడిపోకుండా కాపాడారని, భిన్నత్వంలో ఏకత్వం కలిగి దేశ జాతీయ సమైక్యత సమగ్రతలను చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. పలువురు మైనార్టీ నాయకులు, ముస్లిం పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆజాద్ దేశానికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఈవో పివిజె రామారావు, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డి.ఎస్.పి ఎండి అబ్దుల్ సుభాని, డిఎైఈవో శేఖర్ సింగ్, జిల్లా సైన్స్ అధికారి జాకీర్ మహమ్మద్, ఎంఈఓ దుర్గాప్రసాద్, మైనార్టీ సంక్షేమ శాఖ సూపర్నెంట్ కోటేశ్వరమ్మ, ఉర్దూ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యకు మార్గదర్శి మౌలానా అబుల్ కలాం ఆజాద్

వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు సోమవారం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ మహనీయుడు దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. స్వతంత్ర భారతావనిలో గుణాత్మక విద్యకు ఆజాద్ మార్గదర్శి అని.. విద్యావ్యవస్థ పటిష్టతకు, చిన్నారులలో ప్రాథమిక విద్యను ప్రోత్సహించేందుకు ఆయన వేసిన అడుగులు మరువలేనివని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఆ మహనీయుని సేవలను భావితరాలు స్మరించుకునే రీతిలో ఆజాద్ జయంతిని మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా 2008లో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. అలాగే ముస్లింల అభ్యున్నతికి గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని.. మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా అక్షరాల రూ. 25 వేల కోట్ల నగదును డీబీటీ ద్వారా అందజేసినట్లు చెప్పారు. ఆజాద్ స్ఫూర్తితో వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. కనుక మౌలానా అబుల్ కలాం జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని.. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆ మహనీయునికి అర్పించే నిజమైన నివాళి అని మల్లాది విష్ణు తెలియజేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు ఎండి షాహినా సుల్తానా, శర్వాణీ మూర్తి, నాయకులు యరగొర్ల శ్రీరాములు, కుక్కల రమేష్, అక్బర్, పఠాన్ నజీర్ ఖాన్, ఇస్మాయిల్, ఫాతిమా, మైనార్టీ సోదరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జీతం 26 వేల రూపాయలకు పెంచాలి

- ఏఐటీయూసీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి వినతి
- కార్మికుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన ఏఐ టీయుసి నాయకులు

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సోమవారం మధ్యాహ్నం సచివాలయం లో మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకత్వం కలిసి వినతి పత్రం సమర్పించారు. వీరిలో నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, ఏఐటీయుసి రాష్ట్ర నాయకులు తెడ్డు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి పేర్కొంటూ ఏఐటీయూసీ నేతలు తెలిపి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ అన్నారు. మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన సమస్యలలో ప్రధానంగా సమాన పనికి సమాన వేతనం కనీస రూ 26000 అమలు పరచాలని కోరారు. పార్కులు, ఇతర ప్రాంతాలలో కాంట్రాక్టు సిబ్బంది పేరుతో వందలాది మంది కార్మికులు పని చేయుచున్నారని, వీరికి చెల్లిస్తున్న వేతనాలలో తారతమ్యాలు ఉన్నాయని కావున అందరికీ సమాన వేతనం చెల్లించాలని కోరారు. పెరుగుతున్న నగర విస్తరణ, జనాభాకి అనుగుణంగా నూతనంగా నగరంలో మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, డ్వాక్రా, సీఎంఈవై కార్మికుల రిటైర్మెంట్ వయస్సును పర్మినెంట్ కార్మికుల మాదిరిగానే 62 సంవత్సరాల వరకు పెంచాలని, కార్మికులు రోడ్లపై పనిచేస్తున్న సమయంలో ప్రమాదాలకు గురై మృత్యువాత చెందుతున్నారని ప్రభుత్వం నుండి అందుతున్న భీమా నామమాత్రంగా ఉంటున్నదని కావున వీరికి గ్రూపు యాక్సిడెంటల్ ఇన్సురెన్స్ చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదును శాఖధిపతులే స్వయంగా పరిశీలించాలి

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదును శాఖాధిపతులు స్వయంగా ఫీల్డ్ లోకి వెళ్లి పరిశీలించాలని విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన సమస్యలకు శాఖధిపతులు స్వయంగా తామే ఫీల్డ్ లో పరిశీలించి సమస్యను సత్వరంగా పరిష్కరించాలని అన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పారిశుద్ధ్య నిర్వహణ, ఆక్రమణలు, సుందరీ కరణ, నేటి కులాయి, సిసి రోడ్, భూగర్భ డ్రైనేజీ, డ్రైన్ కల్వర్టలు, ఇంటి పట్టా, ఆస్తి పనులు లో డోర్ నెంబర్ సరి చేయుట, డ్రైనేజ్ తదితర సమస్యలపై ఫిర్యాదులను అందుకున్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అత్యధికంగా ఇంజనీరింగ్ మరియు టౌన్ ప్లానింగ్ విభాగంలో నాలుగు ఫిర్యాదులు అందగా, ప్రజా ఆరోగ్యంలో మూడు రెవెన్యూలో రెండు, మొత్తంగా సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 13 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యనారాయణ కుమారి, జాయింట్ డైరెక్టర్ మరియు ఇన్చార్జి పి. ఓ. (యు సి డి)డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, డీఎఫ్ఓ మల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో కాపు సామాజిక వర్గానికి న్యాయం చేయాలి

ప్రభుత్వానికి కాపు నాయకులు ఆకుల శ్రీనివాస్ వినతి



విజయవాడ పశ్చిమ నవంబర్ 11 : (వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్ర బడ్జెట్లో కాపు సామాజిక వర్గ అభివృద్ధికి తగిన విధంగా నిధులు కేటాయించాలని రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రముఖ కాపు నాయకులు, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బడ్జెట్లో కాపుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించ కపోవడంతో పాటు కాపు యువత విదేశీ విద్య దీవెన వంటి పథకాలను గురించి ప్రస్తావించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. కాపు కార్పొరేషన్ కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం అవసరమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాపు సామాజిక వర్గం మొత్తంగా ఎన్డీఏ కూటమి వైపు మొగ్గుచూపి ఓట్లు వేయడంతోనే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభాగా ఉన్న కాపు సామాజిక వర్గంనకు ఆర్థికంగా చేయూతనిచ్చేలా తుది బడ్జెట్లో తగిన రీతిలో నిధులను కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా, విద్యాపరంగా కాపు జాతికి చేయూతనివ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

పి.యస్.సి.యమ్.ఆర్ కళాశాలలో - జూడో టోర్నమెంట్ మరియు సెలెక్షన్ ట్రైల్స్

విజయవాడ పశ్చిమ నవంబర్ 11, (వార్తా ప్రభ ప్రతినిధి)జె.ఎన్.టీ.యూ కాకినాడ యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విజయవాడ వన్ టౌన్లోని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లో ఫిజికల్ డైరెక్టర్ ఎం. విక్టర్ జాన్సన్ పర్యవేక్షణలో సెంట్రల్ జోన్ జూడో పురుషుల మరియు మహిళల విభాగాలలోటోర్నమెంట్ మరియు సెలెక్షన్ ట్రైల్స్ను 2024 సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ నుంచి అబ్జర్వర్ డాక్టర్ జి. పి. రాజు , సెక్రటరీ - జె.యన్.టి.యూ.కె ఇంటర్ కాలజియెట్ టోర్నమెంట్స్ హాజరయ్యారు .జె.యన్.టి.యూ.కె సెంట్రల్ జోన్లో గల వివిధ ఇంజనీరింగ్ కాలేజీల నుండి విద్యార్థిని విద్యార్థులుపాల్గొనగా పురుషుల విభాగం నుండి ఆరుగురు, మహిళల విభాగం నుండి నలుగురు ఎంపికయ్యారు. ఎంపికైనవిద్యార్థిని విద్యార్థులు ఈ నెల 22 - 25 వరకు భూపాల్లో ఎల్.యన్.సి.టి యూనివర్సిటిలో జరగబోవు సౌత్వెస్ట్ జోన్ పోటీలలో జె.యన్.టి.యూ. కాకినాడ తరుపున ప్రాతినధ్యం వహిస్తారు.పురుషుల విభాగం నుండి పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ, ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,నర్సారావుపేట యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్, నర్సారావుపేట ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు మరియుమహిళల విభాగం నుండి పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమాన్ని మొదటి నుండి కళాశాల ప్రెసిడెంట్ చలువాది మల్లికార్జున రావు గారు, కళాశాలకార్యదర్శి సి.ఏ. చిట్టా అమర సుధీర్, ట్రెజరర్ కే రాఘవయ్య , ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. శర్వాణ కుమార్ ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె సురేష్ బాబు , ఫ్యాకల్టీ స్పోర్ట్స్ కోర్డినేటర్స్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ కోర్డినేటర్స్పర్యవేక్షించారు.

అభివృద్ధి సంక్షేమం మేళవింపుకు

ప్రతిబింబం రాష్ట్ర బడ్జెట్

● సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

విజయవాడ పశ్చిమ నవంబర్11 :(వార్తా ప్రభ ప్రతినిధి)2024 – 25 రెవెన్యూ వ్యయం 2.34 లక్షల కోట్ల అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ.పి వార్షిక బడ్జెట్ అభివృద్ధి సంక్షేమం మేళవింపునకు ప్రతిభింభంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, జలవనరులరంగ నిపుణులు, సాగునీటివినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పై స్పందిస్తూ ఈరోజు సాయంత్రం విజయవాడలోని రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య కార్యాలయం నుండి పూర్తి వివరాలుతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో జలవనరుల రంగానికి రూ.16,705 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి 16,739 కోట్లు, వ్యవసాయ రంగానికి మొత్తం 43,422 కోట్లు కేటాయించటం అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు అయ్యిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఈ ప్రాజెక్టును ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడమే కాకుండా ప్రాజెక్ట్ కోసం 55,548 కోట్ల నిధులను సాంకేతిక కమిటీ ఆమోదించిందని, పోలవరం ప్రాజెక్టులో గత వైసిపీ ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన డయాఫ్రం వాల్ స్థానంలో 1,396 మీటర్ల పొడవుతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని ప్రతిపాదించి దీని నిర్మాణానికి సన్నాహక పనులు చురుగ్గా సాగుతున్నాయని, నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడో జోన్ లోని 2.10 లక్షల ఎకరాలకు గోదావరి జలాలను తీసుకునివచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకం యొక్క బ్యాలెన్స్ పనులను ఈ బడ్జెట్ లో ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్ లో వ్యవసాయ ఉచిత విద్యుత్ కు 7,241 కోట్లు, ఉపాధి హామీ అనుసంధానానికి 5,150 కోట్లు, ఎన్టీఆర్ జలసిరికి 50 కోట్లు కేటాయించడం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘానికి ఎంతో ఉపయోగకరమన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2019-2024 లో రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల దుర్వినియోగం, రాష్ట్రవనరుల మళ్ళింపు, లోపభూఇష్టమైన ఎక్సైజ్ మరియు ఇసుక విధానాల వలన, సహజ వనరులు దోపిడీ వలన రాష్ట్ర ఆదాయానికి గండి పడిందని మన రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక వ్యవస్థను పునర్ నిర్మించటం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశదిశ నిర్దేశంతో ఈ సవాళ్ళను అధిగమించి, పేదరికం లేని సమాజం కోసం రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం, విద్య, జ్ఞానం, అభివృద్ధి, నైపుణ్యం, మరియు సంపదలు కలగటం ఖాయమని అన్నారు.

గుడిలో గుండెపోటుతో వ్యక్తి మృతి.

కూకట్‌పల్లి.నవంబర్11(వార్తాప్రభ): ఆలయం లో ప్రదక్షిణలు చేస్తున్న ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. విష్ణువర్ధన్ (31) గత సంవత్సర కాలంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1 హాస్టల్లో ఉంటున్నాడు. ఉదయం టెంపుల్ బస్ స్టాప్ సమీపంలోని ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్ళాడు. ప్రదక్షిణలు చేస్తుండగా ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. భక్తులు సిపిఆర్ చేసి ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అప్పటికే అతను మృతిచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జగ్గయ్యపేట మఠంశివాలయం నిర్మాణానికి కృష్ణశిలలు ఆగమనం

జగ్గయ్యపేట నవంబర్ 11 (వార్తప్రభ)పట్టణం లోని జగ్గయ్యపేట మఠంశివాలయం నిర్మాణానికి కృష్ణశిలలు పట్టణానికి చేరుకున్నాయి. సీతారాంపురం శ్రీకృష్ణ దేవాలయం నందు కృష్ణశిలలకు శాస్త్రోక్తంగా కంచి పీఠం ఆస్థాన సిద్ధాంతి లక్కావజ్జుల సుబ్రమణ్య సిద్ధాంతి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసారు. కొబ్బరికాయ కొట్టిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీరాంచిన్నబాబు, తాత్కికులు లక్ష్మీనరసింహ శాస్త్రి మరియు బిజెపి నాయకులు నోముల రఘు. అపూర్వ స్వాగతం పలికి ఎదురు వెళ్లి హారతులు ఇచ్చిన జగ్గయ్యపేట భక్త బృందం.కేరళ వాయిద్యకారుల విన్యాసాలు, చిన్నారుల భరతనాట్యం, కోలాట బృందాల నృత్యాలతో కోలాహలం. భారీగా శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు, ప్రముఖులుశిల్పులను సత్కరించి స్వాగతం పలికిన దేవస్థానం నిర్మాణ కమిటీ ప్రతినిధులు నీలిశెట్టి వాసు, సంకా భాస్కర్, దోగుపర్తి రాము, కొంకిమళ్ల మల్లికార్జునరావు, యన్నాకుల శ్రీధర్, నోముల కృష్ణ ప్రసాద్ సిమ్మసత్తి మల్లి తదితరులు.

సూక్తి రత్నావళి



కఠినత్వం పోవాలి
కరుణ పూలు విరియాలి
క్షమాగుణం చూపించి
కలసిమెలసి బ్రతకాలి
దేశభక్తి చూపాలి
దేశకీర్తి చాటాలి
వసుధైక కుటుంబముకై
విశ్వశాంతి తేవాలి
అసమానతలు తొలగాలి
ఆత్మీయతలు పెరగాలి
అందరూ సమానమని
గళమెత్తి పాడాలి
ఏక భావం రావాలి
దానికి కృషి చేయాలి
సమైక్యత ముఖ్యమని
సాక్ష్యంగా నిలవాలి
జగతి ప్రగతి కావాలి
యౌవనస్తులు లేవాలి
దేశ రక్షణ కోసమే
ఉప్పెనలా కదలాల
పొరపొచ్చాలు వీడాలి
అందరి మేలు కోరాలి
సడలని విశ్వాసంతో
ముందడుగు వేయాలి

-గద్వాల సోమన్న

,9966414580

సదర్ ఉత్సవంలో పాల్గొన్న భరత్ సింహారెడ్డి, చిరు సాని మహేందర్

జగద్గిరిగుట్ట నవంబర్ 11 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట 126 వ డివిజన్ లొ ఆదివారం జరిగిన సదర్ ఉత్సవం లొ ముఖ్యఅతిథిగా చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దీపావళి తర్వాత జరిగే సదరు ఉత్సవాలు యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని ఇందులో ఎన్నో రకాల దున్నపోతుల ఆటలు ఎంతో ఆకర్షనీయంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలొ బీజేపీ నాయకులు, సిరుసాని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ దొంగతనం కేసులలో నిందితుడు అరెస్ట్

సుమారు 10 లక్షల రూపాయల విలువైన 20 బైకులు స్వాధీనం.

విజయవాడ పశ్చిమ నవంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్.టి.ఆర్ జిల్లా నందు జరుగుతున్న దొంగతనాలు లను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పోలిస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు డీసీపీ గౌతమిషాలి, దక్షిణ ఏ.సి.పి. యు.బంగారు రాజు పర్యవేక్షణలో కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎస్.ఎస్.వి.నాగరాజు ఆధ్వర్యంలో క్రైమ్ ఎస్.ఐ. ఏ.సూర్యనారాయణ వారి సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన బైక్ దొంగతనాల సంఘటనా స్థలాలను పరిశీలించి అక్కడ ఆధునిక సాంకేతిక ఆధారాలను సేకరించి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో వారికి అందిన పక్కా సమాచారం మేరకు కృష్ణ లంక క్రైమ్ ఎస్.ఐ.వారి సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం నల్ల గేటు సమీపంలో వాహన తనిఖీ చేస్తున్న సమయంలో పోలీస్ తనిఖీలను గమనించి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించారు. అతని వద్ద నుండి సుమారు 10 లక్షల విలువైన 20 మోటార్ బైక్ లను స్వాదీనం చేసుకొన్నారు.నిందితుడి వివరాలు: పశ్చిమ గోదావరి జిల్లాకు బీమవరం, రాయలం గ్రామానికి చెందిన నంద్యాల రామకృష్ణ రాజు (50 సం.).పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నంద్యాల రామకృష్ణ రాజు ఇతను కాంట్రాక్ట్ సి.సి.రోడ్లు పనులు చేస్తూ ఉంటాడు. ఈ క్రమంలో చెడు వ్యసనాలకు మరియు జల్సాలకు అలవాటు పడి తన వద్ద ఉన్న మూడు సొంత బైకులను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసాడు. తన చెడు వ్యసనాలకు మరియు జల్సాలకు డబ్బులు సరిపోక ఏదైనా చేసి డబ్బులు సంపాదించాలని ఆలోచించి గతంలో తాను బైకులు తాకట్టు పెట్టిన విషయం గుర్తుకు వచ్చి, బైకులను దొంగతనం చేసి వాటిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దాం అని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో తన ఉరిలో దొంగతనం చేసి దొరికితే అందరికి తెలిసిపోతుందనుకుని దూరంగా వెళ్లి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ సంవత్సరం మార్చ్ నెలలో బీమవరం నుండి విజయవాడ వచ్చి బస్టాండ్ సమీపంలో పార్క్ చేసి ఉన్న బైకును గమనించి నఖిలీ తాళాలతో తీయడానికి ప్రయత్నించగా రావడంతో ఆ బైక్ ను తీసుకుని వెళ్ళిపోయాడు. ఈ విధంగా విజయవాడ నగరంలో కృష్ణలంక, సూర్యారావు పేట మరియు సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ల పరిదిలో బైక్ దొంగతనాలు చేసాడు. ఒక్కసారిగా అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని, అప్పుడు ఇంకా బాగా జల్సాలు చేయవచ్చు అనే ఆలోచనతో దొంగాతానాలు చేసి వాటిని దాచిపెట్టాడు. కేవలం ఎనిమిది నెలల కాలంలో మొత్తం 20 మోటార్ బైక్ లను దొంగతనం చేసి వాటిని ఎక్కడికైనా తీసుకువెళితే దొరికిపోతా అనే ఉద్దేశంతో వారధి డౌన్ పక్కనే ఉన్న ఒక పాడుబడిన భవనంలో ఉంచాడు.ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సిటీ బస్ స్టాండ్, మాధురి ఫుడ్ కోర్ట్ సమీపంలో పార్క్ చేసి ఉన్న వాహనాన్ని దొంగిలించి దీనిని కూడా పైన తెలిపిన ప్రదేశంలో దాచడానికి వెళుతున్న సమయంలో కృష్ణ లంక క్రైమ్ పోలీస్ వారికి రాబడిన పక్క సమాచారం మేరకు నల్ల గేటు సమీపంలో తనిఖీలను చేసి నిందితుడిని పట్టుకొన్నారు. ఇతని సమాచారంతో గతంలో దొంగతం చేసిన 19 మోటార్ బైక్ లను స్వాదీనం చేసుకొన్నారు.నిందితుడిని పట్టుకుని సుమారు 10 లక్షల విలువైన 20 మోటార్ బైక్ లను స్వాదీనం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన కృష్ణ లంక ఎస్.ఐ. ఏ.సూర్యనారాయణ, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్స్ జి.సాంబయ్య, జి ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ కె.బాబురావు లను పోలీస్ కమీషనర్ మరియు పోలీస్ అధికారులు అబినంధించారు.

వ్యాపార సంస్థల అభివృద్ధికి దోహదపడాలి

ఛాంబర్ ఆఫ్ కామర్స్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూరు నవంబర్ 11 (వార్తా ప్రభ) డివిజన్ కేంద్రంలోని, చాంబర్ ఆఫ్ కామర్స్ గత అక్టోబర్ నెలలో ఎన్నికలు జరగగా అధ్యక్షుడిగా గెలుపొందిన మచ్చ సురేష్ వారి టీం సభ్యులను నేడు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మహబూబాబాద్ కు వెళ్లే మార్గంలో ఆర్ఎస్ లక్ష్మీ గార్డెన్ వెంకటలక్ష్మి బాయిల్డ్ రైస్ మిల్ యందు, చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలలో గెలుపొందిన వారిచే ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రతి వ్యాపారస్తులు వారి వారి వ్యాపారాలను చూసుకోవడమే తప్ప ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోకుండా ఉంటారు అని అభినందించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ వారికి కావలసిన మా వంతు సహాయాన్ని ప్రభుత్వం చే అందించేందుకు కృషి చేయడమే కాకుండా తోరూరు పట్టణ కేంద్రంలో వ్యాపారస్తులకు మా ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, మాట్లాడుతూ నేడు, మా చాంబర్ ఆఫ్ కామర్స్ ఈ స్థాయికి ఎదిగిందంటే వ్యాపారులందరి సహాయ సహకారాలు మరియు తొర్రూరు పట్టణ రాజకీయ పుర ప్రముఖులచే ఈ స్థాయికి ఎదిగిందని అన్నారు. ఒకనాడు 1979లో మర్చంట్ వేల్ పేరుగా ఉన్న మా సంస్థ ఇటుక ఇటుక ను పేరుస్తూ నేడు ఈ స్థాయికి రావడం, చాలా అభినందనీయమని అన్నారు.మా చాంబర్ ఆఫ్ కామర్స్ రాజకీయ పార్టీలకు అతీతంగా ఉంటుందని రాజకీయ పార్టీలకు మా చాంబర్ ఆఫ్ కామర్స్ కు ఎలాంటి సంబంధం లేదు అని అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ కు ప్రభుత్వం చే కొన్ని నిధులు కేటాయించాలని మా వ్యాపార అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి వంతు సహకారాన్ని అందించాలని కోరారు.ఇప్పటివరకు మా సంస్థ 70 లక్షల రూపాయల నిధులను సమకూర్చుకుంది అని మచ్చ సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి చాంబర్ ఆఫ్ కామర్స్ టీం సభ్యులు అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో,పిఏసిఎస్ చైర్మన్ కాకిరాలహరి ప్రసాద్, బి రవీందర్ రెడ్డి, తోరూర్ మున్సిపల్ చైర్మన్, మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూర్ ఆర్డీవో జి గణేష్ , తొర్రూరు డిఎస్పి, కృష్ణ కిషోర్ మున్సిపల్ కమిషనర్, శాంత కుమార్, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, అధ్యక్షులు, బిజ్జాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దివంగత ఎర్రగుడ్ల బాగమ్మ యాదవ్ కు ప్రముఖుల ఘన నివాళి

శేరిలింగంపల్లి,నవంబర్ 11 (వార్తాప్రభ):మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తల్లి కీ . శే . బాగమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి,ఎమ్మెల్సీ భాను ప్రసాద్,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఘన నివాళులు అర్పించారు. .ఈ కార్యక్రమంలో వారి కుమారులు ఎర్రగుడ్ల రాజు యాదవ్,ప్రభాకర్ యాదవ్,వెంకట్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్ మరియు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రేటర్ హైదరాబాద్ వివిధ వర్గాల ప్రముఖులు, బీసీ, యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆలయం తొలగిస్తే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం నిర్వహిస్తాం

ఎబిజెపి నేత రవికుమార్ యాదవ్ హెచ్చరిక

శేరిలింగంపల్లి,నవంబర్ 11 (వార్తాప్రభ):కొండాపూర్ డివిజన్,రాజీవ్ కాలనీ (వడ్డెర బస్తీ) లో గత 40 ఏళ్లకు పైగా ఆలయం ఉండగా అందులో గత కొన్ని నెలల క్రితం వారు శివాలయం కట్టాలని నిర్ణయించుకుని నిర్మాణం చెప్పట్టడం జరిగింది.ఇప్పుడు ప్రక్కన ఒక ప్రైవేటు ఆసుపత్రి నిర్మాణం జరుగుతుండగా వారికి రోడ్ ఉన్నదని ఆలయాన్ని తొలగించాలని కాలనీ వాసులను వొత్తిళ్ళకు గురిచేస్తూ పోలీసులతో ఇబ్బంది పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారని కాలనీ వాసులు తెలియాజేయగా కాలనీ లోని ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆలయం ఎన్నో ఏళ్ల నుండి ఉన్నదని కొత్తగా రోడ్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు,ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలయాన్ని తొలగించే ప్రసక్తే లేదని ఆలయం జోలికి వస్తే రాష్ట్ర స్థాయిలో అన్ని వర్గాల వారిని కలుపుకుని అడ్డుకుంటామని హెచ్చరించారు,కాలనీ వాసులకు ఏ సమయమైనా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు,అవసరమైతే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునేలా చూస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,రాజేందర్ రెడ్డి,వెంకటేష్, మల్లేష్,మన్యం కొండా సాగర్,స్థానిక కాలనీల వాసులు,తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన టీజేపు జిల్లా అధ్యక్షులు

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్

తొర్రూర్ నవంబర్ 11 (వార్తా ప్రభ) ఇటీవల కాలంలో ప్రమాదానికి గురై, ట్రీట్మెంట్ తీసుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని, తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో వార్తా ప్రభ తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పంతం సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి, వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా త్వరగా ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

దేశంలో విద్యాభివృద్ధికి తొలి బాటల వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్

- ఆచార్య రావుల కృష్ణ

శేరిలింగంపల్లి,నవంబర్ 11 (వార్తాప్రభ):జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోగల జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర భారతావని తొలి విద్యశాఖామాత్యులు, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంటుకు చెందిన ఆచార్య రావుల కృష్ణ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మరియు విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. ఆజాద్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు.స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరముల కారాగార శిక్షను అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ పండితుడు,కవి, సంపాదకుడు,గొప్ప రాజనీతిజ్ఞుడు అని అన్నారు.ఆయన బహుభాషా కోవిదుడు (అరబిక్,ఇంగ్లీష్,ఉర్దూ, హిందీ,పర్షియన్,బెంగాలీ). ఆయన స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వములో 11 సంవత్సరముల పాటు విద్యశాఖామాత్యులుగా కొనసాగి విద్యా సంస్కరణలకు విశేష కృషి చేశారు.భారతదేశం అభివృద్ధి చెందాలంటే విద్యలో ప్రగతి సాధించాలని భావించి 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు అలాగే 1952లో సెకండరీ విద్యకోసం ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేశారు. విద్యశాఖమాత్యులుగా పనిచేసిన తొలి అయిదేళ్ళ కాలంలోనే యుజిసి,ఐసీసీఆర్, ఏఐసీటియు,సీఐఎన్ఆర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు ఖరగ్ పూర్ లో తొలి ఐఐటి ఏర్పాటు చేశారు.వీటితో పాటు సంగీత,సాహిత్య, లలితకళల సర్వతోముఖాభివృద్ధికి అకాడమీలను నెలకొల్పారు. స్వయంప్రతిపత్తి సంస్థలైన భారతీయ సంస్కృతిక సంబంధాల మండలి,సంగీత నాటక అకాడమీ,సాహిత్య అకాడమీ,ఆరట్స్ అకాడమీలను స్థాపించారు. చిన్నపిల్లలకు 6 సంవత్సరముల నుండి 14 సంవత్సరముల వరకు ఉచిత నిర్బంధవిద్య ఉండాలని, అలానే ముఖ్యంగా బాలికలు విధిగా పాఠశాలలకు వెళ్ళాలని ప్రణాళికలను సిద్ధం చేశారు. ఆయన హిందూ ముస్లింల ఐక్యతకు కూడా కృషి చేశారు. ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో మన దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న తో గౌరవించి ఆయన జన్మదినమైన నవంబరు 11ను 2008వ సంవత్సరము నుండి జాతీయ విద్యా దినోత్సవముగా ప్రకటించి అమలుచేయడం జరుగుతుంది అని అన్నారు.నేటి విద్యా విధానంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. “అంతర్జాతీయంగా అంతర్జాలం అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది. విద్యా విధానంలో వస్తున్న నూతన సాంకేతికతను ఆకళింపు చేసుకొని ప్రపంచస్థాయి విద్యార్థులతో ధీటుగా మన విద్యార్థులు కూడా రాణించాలంటే కృషి, పట్టుదల,ఏకాగ్రతలతో పాటు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందిపుచ్చుకోవాలి. ఒక వ్యక్తి,ఒక పుస్తకం లేదా ఒక కలము వీటికి దేశ భవిష్యత్తును మార్చ గలిగే శక్తి ఉంది.సంస్కారముతోనే విద్య అబ్బుతుంది.విద్యతో పాటు నూతన వృత్తి నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలి. భాషాపరమైన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి. చేతి వ్రాతను బాగా అభ్యాసం చేయాలి.అలాగే పుస్తక పఠనం చేశారు. నేటి విద్యార్థులే నేటి పౌరులు.నేటి విద్యార్థులు అంతర్జాలానికి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అవసరమైనంత వరకే అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి అని కోరారు.చెడు అలవాట్లకు (ధూమపానం,మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం) దూరంగా ఉండాలి. పౌష్టికాహారం తీసుకుంటూ నిత్య వ్యాయామం,ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకొని అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అంది పుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయరాలు పీ.అనురాధ,అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి,పాలం శ్రీను, జిల్ మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

కలియుగంలో భక్తుని కోసం సాక్షాత్కరించిన భగవంతుడు పాండురంగడు ప్రారంభమైన ఉత్సవాలు

(పుట్టి కృష్ణప్రసాద్ యాదవ్)

పెడన,నవంబర్ 11 (వార్తాప్రభ) : భక్తులను అనుగ్రహించి వారికోసం ప్రత్యక్షమైన దేవుళ్ళగురించి పురాణాల్లో చదివామ్ముగానీ, కలియుగంలో భక్తునికోసం భగవంతుడు సాక్షాత్కరించాడంటే నమ్మగలమా. చిలకలపూడిలోని "కీరపండరీపురం" చరిత్ర చదివాక నమ్మక తప్పదు.చిలకలపూడి అనగానే చాలామంది మహిళామణులకు (చిలకలపూడి బంగారం నగలు)అవేనండీ రోల్డుగోల్డు నగలు గుర్తుకొస్తాయి. ఈ రోజుల్లో అవికూడా ప్రియమయి పోతున్నాయిగానీ అంతకన్నా ప్రియమైంది చిలకలపూడిలో మరొకటి వున్నది. అదే పాండురంగడు స్వయంగా సాక్షాత్కరించిన కీర పండరీపురము. మచిలీపట్నం శివార్లల్లోవున్న చిలకలపూడిలో వున్న ఈ క్షేత్రానికి కీర పండరీపురం అనే పేరు ఎందుకు వచ్చిందో తెలియదు. పూర్వం ఇక్కడ దోస వ్రతం చేసేవారట. అంటే దోస విత్తులు నాటి, అవి పెరిగి కాయలు కాసేదాకా వాటిని సంరక్షించి, భగవంతునికి సమర్పించటం. అందుకనే కీర పండరీపురం అనే పేరు వచ్చి వుండవచ్చునని కొందరి అభిప్రాయం. ఈ క్షేత్ర నిర్మాణానికి కారకుడైన భక్త నరసింహమే అంతకుముందు కాకి బంగారంతో నగలు చెయ్యటంకూడా కనిపెట్టారని అంటారు. 1889 ఏప్రిల్ 4వ తేదీన విశాఖ పట్టణము జిల్లా బొబ్బిలి తాలూకాలోని ఉత్తరావెల్లి గ్రామములో విశ్వకర్మ కులస్తులైన శ్రీ గంగాధరం, రామమ్మ దంపతులకు జన్మించారు నరసింహం. ఈయనకి చిన్నతనంనుంచే దైవ భక్తి చాలా ఎక్కువ. తన 18 వ సంవత్సరంలో చిలకలపూడి వచ్చిన నరసింహం అక్కడే వ్యాపారం చెయ్యటం మొదలుపెట్టి, కుటుంబ వ్యవహారాల్లో మునిగిపోయారు. క్రమంగా ఆయన మనసు దైవభక్తివైపు అధిక మొగ్గు చూపించి, పాండురంగ విఠలుని వైపు మళ్ళింది. నరసింహం ఒకసారి పండరీపురం వెళ్ళినప్పుడు అక్కడ శ్రీ మహీపతి గూండా మహరాజ్ అనే గురువు దర్శనమయింది. ఆయన నరసింహం పాండురంగో పాసన విధానం తెలిపి శ్రీ విఠల మంత్రముతో తులసిమాల ప్రసాదించారు. కొంతకాలం తరువాత శ్రీ విఠల మహామంత్ర రాజమునుకూడా ఉపదేశించి భక్త నరసింహం అనే పేరు పెట్టారు. గురువు ఆశీర్వచనముతో భక్త నరసింహం తన మనసులోని కోరిక, ఆలయ నిర్మాణమును తలపెట్టారు. శంఖుస్థాపనకోసం పండరీపురములోని చంద్రభాగానదిలోని కొన్ని గులక రాళ్ళను ఉపయోగించ సంకల్పించారు. కానీ చంద్రభాగానది ఆ సమయంలో మహా ఉధృతంగా ప్రవహిస్తూ, ఈతగాళ్ళుకూడా నదినుండి రాళ్ళు తియ్యలేని పరిస్థితిగా వున్నది. అప్పుడు నరసింహం చంద్రభాగను ప్రార్థించగా పుండరీక దేవాలయము పక్కన ఇసుక దిబ్బ ఏర్పడింది. నరసింహం పడవలో అక్కడికి వెళ్ళి నదిలోని ఇసుక, రాళ్ళు, నీరు సేకరించి తిరిగి వచ్చారు. ఆ ఇసుకలో ఒక చిన్న గుండురాయి దొరికింది. వాటన్నింటినీ పాండురంగని ముందుంచి, నరసింహం వారి గురువు ప్రార్థనా తన్మయత్వంలో

వుండగా పాండురంగనినుంచి ఒక జ్యోతి ఆ గుండ్రని రాయిలో ప్రవేశించింది. ఆ రోజు రాత్రి పాండురంగడు నరసింహం కలలో సాక్షాత్కరించి, కీర పండరీక్షేత్రములో శ్రీ శుక్లనామ సంవత్సరం, కార్తీక శుద్ధ ఏకాదశి బుధవారం (13-11-1929) పగలు తన మూర్తి సాక్షాత్కరించగలదని తెలిపారు. నరసింహం సంతోషంగా తిరిగివచ్చి ఆలయ నిర్మాణం ప్రారంభించారు. కొంతకాలం తర్వాత గురువు మహీపతి మహరాజ్ కు పాండురంగడు స్వప్న దర్శనమిచ్చి నీశిష్యునికోసం తాను తెలిపిన రోజున కీర పండరిపురంలో సాక్షాత్కరిస్తానని తెలుపగా వారు లేఖద్వారా నరసింహం ఈ విషయం తెలియజేశారు. పాండురంగని విగ్రహం తప్ప ఆలయ నిర్మాణము పూర్తయినది. పాండురంగని సాక్షాత్కార వార్త అందరికీ తెలిసి ఆ విశేషం దర్శించాలని ప్రజలు తండోపతండాలుగా వచ్చారు. అధికారులు, కొందరు పెద్దలు దీనిని నమ్మక గర్భగుడికి తాళంవేసి సీలు చేశారు. క్షణాలు గడుస్తున్నకొద్దీ నరసింహం ఆందోళన ప్రారంభమయింది. ఆంజనేయస్వామి ఆలయంలో ఆయనను ప్రార్థిస్తూ తన్మయావస్థలో వుండగా ఆంజనేయుడు ఆయనకి ఆభయమిచ్చాడుట.. పన్నెండు గంటలయ్యేసరికి శ్రీ పాండురంగడు ప్రసన్నుడు కాకపోతే పండరీ క్షేత్రాన్ని ఇక్కడికి తీసుకువచ్చి స్థాపిస్తానని. పగలు పదిన్నర అయింది. దేవాలయమునకు వేసిన తాళం తీసి తలుపులు తీయటానికెంత ప్రయత్నించినా తలుపులు రాలేదు. భక్త నరసింహం అనేక ప్రార్థనలు చేయగా తలుపులు తెరువబడి దివ్య తేజస్సులమధ్య పాండురంగని విగ్రహ సాక్షాత్కరించింది. మూడు అడుగుల ఎత్తున్న ఈ విగ్రహము పండరీపురములోని పాండురంగని విగ్రహమువలెనున్నది. అక్కడలాగానే భక్తులందరూ గర్భగుడిలోని పాండురంగని పాదములు తాకి నమస్కరించవచ్చు. తదుపరి భక్త నరసింహం సహస్రకోటి శ్రీ విఠలనామ యజ్ఞము తలబెట్టగా భారతావనిలో అనేకమంది ఈ యజ్ఞములో పాల్గొని శ్రీ విఠలనామమును వ్రాశారు. ఆ పుస్తకములన్నియు తగు పూజావిధానముతో ఆలయ ప్రాంగణములోని విఠల్ కోటి స్థూపములో నిక్షిప్తంగావించబడ్డాయి. శ్రీ పాండురంగని ఆలయానికి ఎదురుగా భక్త నరసింహం కి అభయమొసగిన ఆంజనేయస్వామి ఆలయం వున్నది. ప్రక్కనే వేరొక ఆలయంలో సహస్ర లింగ కైలాస మంటపము విరాజిల్లుతుంటే ఇంకొకపక్క రాధ, రుక్మిణి, సత్యభామ, అష్టలక్ష్ములకు వేరొక ఆలయము నిర్మింపబడ్డది. ఆరు ఎకరాల స్థలంలో నిర్మింపబడ్డ ఈ ఆలయాలకు చుట్టూ భక్త మందిరాలు..వాటిలోనే షిర్డీ సాయిబాబా మందిరం..దానికి ఎదురుగా అతి పురాతనమైన అశ్వద్ధ వృక్షము, దానికింద చిన్న సిద్ధేశ్వరాలయము. 400 ఏళ్ళ పైనుంచి వున్న ఈ అశ్వద్ధ వృక్షం కింద భూగర్భంలో ఒక ఋషి ప్రాచీన కాలంనుంచి తపస్సు చేసుకుంటున్నారని, ఆయన ఇప్పటికీ వున్నారనీ, భక్త నరసింహంగారికి ఆయన దర్శనమిచ్చారనీ అంటారు. భగవంతుడు భక్త సులభుడు అని మరొకసారి నిరూపించిన నరసింహం 1974 జనవరి 16 సంవత్సరంలో పరమపదించారు. ఆ సమయంలో ఆయన శరీరంనుంచి విద్యుత్కాంతిలాంటి వెలుగు వెలువడి పాండురంగనిలో ఐక్యమందటం, సహస్రలింగ మంటపం వద్ద గంటలు ఓంకారనాదంతో మోగటం అనేకమంది చూశారంటారు. దేవాలయ నిర్మాణ సమయంలోనే పాండురంగని ఆజ్ఞ ప్రకారం మహా మండపమునందు సమాధి నిర్మించి దానిమీద ఒక రాయి పరచి వుంచి అవసరమైనప్పుడు తన శరీరాన్ని అక్కడ వుంచమన్నారు. ఆవిధంగానే చేసి అక్కడ ఆయన విగ్రహాన్ని స్థాపించారు. ఈ వార్తలకు సంబంధించి ఆనాడు వెలువడిన వార్తాపత్రికలు ఫ్రేము కట్టించి ఆలయంలో సందర్శకులకోసం వుంచారు. శ్రీ నరసింహంగారి మనుమలు ప్రస్తుతం ఆలయాన్ని నిర్వహిస్తున్నారు. సముద్ర తీరంలో వున్న ఈ ఆలయానికి, ఆషాఢ, కార్తీక మాసాల్లో జరిగే బ్రహ్మోత్సవాలకు మన రాష్ట్రంనుంచే కాక ఒరిస్సానుంచికూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఈ ఆలయం ఇప్పటికీ భక్త నరసింహంగారి సంతతివారిచేతే నిర్వహించబడుతున్నది. కృష్ణాజిల్లా ముఖ్యపట్టణమైన చిలకలపూడిలో వున్న ఈ ఆలయం చేరుకోవటానికి వివిధ ప్రాంతాలనుంచి రైలు, రోడ్డు మార్గాలున్నాయి. విజయవాడకి 82 కి.మీ. ల దూరంలో వున్నది.

జర్నలిస్టులకు సమస్యలను పరిష్కరించాలి

● స్కూళ్ల ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలి ● ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి ● ఆర్డీవో రాజుకు ఏపిజేయూ జిల్లా అధ్యక్షుడు భగవాన్ వినతి

నరసాపురం,నవంబర్ 11 (వార్తాప్రభ) : పశ్చిమ గోదావరి జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు వారు చదువుతున్న ప్రవేట్ స్కూళ్లల్లో 50 శాతం రాయితీ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు కృష్ణ భగవాన్ సోమవారం నర్సాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని కలెక్టర్లు ప్రవేట్ స్కూళ్ళలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు కట్టించుకోవాలని ప్రొసిండింగ్స్ జారీ చేశారని, తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న జర్నలిస్టుల పిల్లలకు ప్రవేట్ స్కూళ్ల ఫీజులో 50 శాతం రాయితీ కల్పించేలా కృషి చేయాలని ఆర్డీవో రాజుకు తెలియజేశారు. అదేవిదంగా అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ ఇళ్ల స్థలాలను మంజూరు చేసి ఇళ్లు నిర్మించుకొనేందుకు ప్రభుత్వం సాయం అందించేలా కృషి చేయాలని భగవాన్ కోరారు.

సేవ్ గర్ల్ చైల్డ్ విజేతలకు బహుమతుల ప్రదానం

విజయవాడ,నవంబర్ 11 (వార్తాప్రభ) : అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని (అక్టోబర్ 11) పురస్కరించుకొని జిల్లా వైద్యఆరోగ్య, విద్యాశాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా బహుమతులు ప్రదానం చేశారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం, పీసీపీఎన్‌డీటీ చట్టం అమల్లో భాగంగా సేవ్ గర్ల్ చైల్డ్‌పై వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా వాటిలో విజేతలకు సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో నిధి మీనా అధికారులతో కలిసి ప్రశంసాపత్రాలు, మెడల్స్, బహుమతులు అందజేసి అభినందించారు. అదే విధంగా కార్యక్రమం అనంతరం సీడీ - ఎన్సీడీ, కేన్సర్ స్క్రీనింగ్ సర్వే 3.0లో భాగంగా గోదపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీఎల్‌టీవో డా. ఉషారాణి, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, ఎన్‌సీడీ-సీడీ పీవో డా. మాధవి నాయుడు, ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవో డా. నవీన్‌తో పాటు వైద్యఆరోగ్యం, విద్య, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అప్పనవీడు లో అయ్యప్ప భక్తుల అన్నదాన శిబిరం

హనుమాన్ జంక్షన్,నవంబర్ 11 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని దుర్గాదేవి దేవాలయం వద్ద వేమూరి శ్రీనివాస రావు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని గత నెల 16 వ తేదీన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. దాతల సహకారంతో , దాతలు రాకున్నా సాగుతున్న ఈ శిబిరం సోమవారం నాటికి 27 వ రోజుకు చేరుకుంది. నవంబరు 27 వ తేదీ వరకు ఈ అన్నదాన శిబిరం కొనసాగుతుందని వేమూరి తెలిపారు. 41 రోజులపాటు నిరాటంకంగా ఈ శిబిరం కొనసాగుతుందని దీని నిర్వహణకు 10 లక్షల రూపాయలు వరకు ఖర్చవుతుందని తెలిపారు. దాతల సహకారంతో సాగుతున్న ఈ శిబిరం లో సోమవారం పల్లెల దుర్గారావు, దుర్గవేణి దంపతులు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. హనుమాన్ జంక్షన్ చుట్టు పక్కల గ్రామాల నుంచి అయ్యప్ప భక్తులతో పాటు, భవానీ , శివ భక్తులు వస్తున్నారు. నిర్వాహకులు 270 మందికి ప్రతి రోజూ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డి వాసవి దేవి, బోయపాటి దీపు , చెరుకూరి ప్రసాద్ తదితరులు పాల్గొని తమ సేవలందిస్తున్నారు.

మహనీయుల నూతన విగ్రహావిష్కరణలో పాల్గొనడం చాలా సంతోషదాయకం - శాసనసభ్యులు తంగిరాల సౌమ్య

వీరులపాడు,నవంబర్ 11 (వార్తాప్రభ) : కొణతాలపల్లి గ్రామం నందు ఆదివారం నాడు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగజీవన్ రామ్ ల నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. దళితుల్లో జరుగుతున్న అసమానతలను గుర్తించి ఎక్కడో ఈదుముడి అనే గ్రామంలో 23 మందితో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఈరోజు భారతదేశంలోని ఒక సంచలనంగా మారిందని ఎమ్మార్పీఎస్ అనే ఉద్యమం భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కూడా ఒప్పించి సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీల వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలి అనే తీర్పును తీసుకురావడంలో మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని సర్వం త్యాగం చేశారని ఆయనతో కలిసి మహనీయుల నూతన విగ్రహావిష్కరణలో పాల్గొనడం నిజంగా చాలా సంతోషదాయకమని తెలియజేస్తూ.. దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ .బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ .దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి బాబు జగ్జీవన్ రామ్, దళిత హక్కుల పరిరక్షకుడు బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దాం. సామాజిక న్యాయం పై జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దళిత జాతిని జాగృతం.దళిత ప్రజల భవిష్యత్ కు భరోసా, వారికి సరైన గౌరవం ఇవ్వడమే బాబు జగ్జీవన్ రామ్ గారికి మనమందించే అసలైన నివాళి అని తంగిరాల సౌమ్య తెలియజేశారు. సమాజంలో కుల వివక్ష, లింగ వివక్షలను రూపుమాపడానికి తన జీవితాంతం కృషిచేసిన మహనీయుడు జ్యోతీరావు పూలే. స్త్రీ విద్య సమాజానికి వెలుగునిస్తుందని గుర్తించి ఆ దిశగా బాలికా పాఠశాలలను నెలకొల్పిన దార్శనికుడు, బడుగుజనోద్ధారకుడు జ్యోతీరావు పూలే. వెనుకబడిన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి అండగా నిలిచి పూలే ఆశయసాధనకు మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బాలల చట్టాలపై అవగాహన

కంచికచర్ల,నవంబర్ 11 (వార్తాప్రభ) : సోమవారం కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బాలల చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కిషోరీ వికాసం బేటి బచావో-బేటీ పడావో, అనగా 11 సంవత్సరాలు నుంచి 18 సంవత్సరాల నిండిన బాల బాలికలకు బాలల చట్టాలపై అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ భాగ్య రేణుక ఎం పీ డీ వో లక్ష్మి కుమారి ఎం ఈఓ బాలాజీ ఏ పి ఎం శ్రీనివాస్ లతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఎన్ ఎం ,సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్ దొడ్డక వాణి మరియు తదితరులు పాల్గొన్నారు.

కాకాని ధర్మ హీరోగా విడుదలకు సిద్ధంగా ఉన్న డ్రింకర్ సాయి

హనుమాన్ జంక్షన్,నవంబర్ 11 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖులు కాకాని బాబు అరుణ దంపతుల కుమారుడు కాకాని ధర్మ మహేష్ రెండవ చిత్రం డ్రింకర్ సాయి డిసెంబర్ లో విడుదల కానుంది. ధర్మ మహేష్, ఐశ్వర్య శర్మ జంటగా నటించిన చిత్రం డ్రింకర్ సాయి. ఈ సినిమా ఫస్ట్ లుక్ ను హైదరాబాద్ లో ప్రముఖ దర్శకులు మారుతీ విడుదల చేశారు. ఎవరెస్ట్ సినిమాస్ స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై బసవరాజు శ్రీనివాస్ , ఇస్మాయిల్ షేక్ , బసవరాజు లహరీదర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. వాస్తవ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో రూపొందించారు. కెమెరా ప్రశాంత్ అంకిరెడ్డి, సంగీతం. శ్రీ వసంత్ సమకూర్చారు. హీరో ధర్మ మొదటి చిత్రం సింధూరం కాగా రెండవ చిత్రం డ్రింకర్ సాయి ఫస్ట్ లుక్ లోనే లుక్ ఇచ్చింది. ఈ సినిమా ఘన విజయం సాధించాలని ఆశిద్దాం.

అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యం గా రాష్ట్ర బడ్జెట్-ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

అమరావతి/జి.కొండూరు,నవంబర్ 11 (వార్తాప్రభ) : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యం గా ఉందని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వం లో కూటమి ప్రభుత్వం జనరంజకంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు కృషి చేస్తోందన్నారు.ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటూనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధితోపాటు పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అసెంబ్లీ లో రూ.2,94,427.25 కోట్లతో 2024-25 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు.ఎస్సీల సంక్షేమానికి రూ.18,497 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.7,557 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.39,007 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.4,376 కోట్లు, మహిళ, శిశు సంక్షేమానికి రూ.4,285 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పోలీస్ శాఖకు రూ.8,495 కోట్లు, పర్యావరణం అటవీశాఖకు, రూ.687 కోట్లు నైపుణ్యాభివృద్ధి శాఖకు రూ.1,215 కోట్లు, యువజన, పర్యాటక శాఖకు 322 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,326, ఆరోగ్య రంగానికి రూ.18,421, పంచాయతీరాజ్ శాఖకు రూ.16,739, పట్టణాభివృద్ధికి రూ.11,490, గృహ నిర్మాణానికి రూ.4,012 కోట్లు, జల వనరుల శాఖకు రూ. 16,705 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య రంగానికి రూ.3,127 కోట్లు, ఇంధన రంగానికి రూ.8,207 కోట్లు, రోడ్లు, భవనాలకు రూ.9,554 కోట్లు, రాయితీ విత్తనాలకు రూ.240 కోట్లు, భూసార పరీక్షలకు రూ.38.88 కోట్లు, విత్తనాల పంపిణీకి రూ.240 కోట్లు, ఎరువుల సరఫరాకు రూ.40 కోట్లు, పొలం పిలుస్తోందికి రూ.11.31 కోట్లు, ప్రకృతి వ్యవసాయా నికి రూ.422.96 కోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేశారు.

మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే కెరియర్ గైడెన్స్ మరియు ప్రతిభా పురస్కారాలు

హనుమాన్ జంక్షన్,నవంబర్ 11 (వార్తాప్రభ) : నవంబర్ 11 ఉదయం అప్పని వీదు హైస్కూల్లో కెరీర్ గైడెన్స్ నైతిక విలువలు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించి గత సంవత్సరం 6 7 8 9 తరగతులలో ప్రథమ ద్వితీయ స్థానం సంపాదించిన వారికి వెయ్యి రూపాయలు 500 చొప్పున నగదు బహుమతి మరియు 9000 రూపాయలు విలువ గల జ్ఞాపిక ప్రశంసా పత్రములు అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచే ఉంచాలి - ఆర్.డి.ఓ.కె. మాధురి

తిరువూరు,నవంబర్ 11 (వార్తాప్రభ) : తిరువూరు మండలం ,చింతలపాడు గ్రామంలో ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదు ల మేరకు రెవిన్యూ డివిజనల్ అధికారి, కె మాధురి వెంటనే పి.పి.సి చింతలపాడు వద్దకు వెళ్లి తనిఖీ చేసియున్నారు. ధాన్యము కొనుగోలు కేంద్రములు తెరిచి ఉంచాలని , రైతుల వద్ద ధాన్యము కొనుగోలు చేయాలని, రైతులు దళారుల వద్ద మోసపోకుండా నేరుగా ధాన్యము కొనుగోలు కేంద్రముల వద్ద కు వెళ్లవలసినదిగా రెవిన్యూ డివిజనల్ అధికారి వారు తగు ఆదేశములు జారి చేసియున్నారు. ఇందు విషయమై పి.పి.సి అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండవలెనని తెలియచేసారు. ఏటువంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవలసినదిగా ఆదేసించియున్నారు.

రక్తదానం చేసిన జర్నలిస్ట్ మడిపల్లి రాంబాబు

తిరువూరు,నవంబర్ 11 (వార్తాప్రభ) : బోసు బొమ్మ సెంటర్ హాన్ను ఆర్థో కేర్ హాస్పటల్లో గంపలగూడెం మండలం నెమలి గ్రామానికి చెందిన మనుబోలు సావిత్రి యాక్సిడెంట్ అయి చికిత్స పొందుతుంది ఆమెకు సర్జరీ నిమిత్తం ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ రెండు ప్యాకెట్లు అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ మర్యకట్ట కుమార్ సీనియర్ న్యాయవాదిని ఫోన్లో సంప్రదించారు. వెంటనే స్పందించిన కుమార్ గ్రూపు సభ్యులైన రాంబాబు కి తెలపగా వెంటనే క్షణాల వ్యవధిలో హాస్పిటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు వెంపాటి మణిరత్నం అబ్రహం, తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్, రిపోర్టర్ ఎం. నరేష్ ,ల్యాబ్ టెక్నీషియన్ రామారావు పాల్గొన్నారు.అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలో హాస్పటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన జర్నలిస్ట్ రాంబాబుకి సావిత్రి కుటుంబ సభ్యులు, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

కవులూరు లో 95 మందికి ఉచిత వైద్య పరీక్షలు

జి.కొండూరు,నవంబర్ 11 (వార్తాప్రభ) : మండలంలోని కవులూరు గ్రామంలో ధన్వంతరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జువ్వ వెంకటేశ్వరరావు(జెవిఆర్) ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది.ఈ శిబిరంలో కవులూరు గ్రామంతో పాటు ఇతర గ్రామాల నుంచి వచ్చిన 95 మందికి షుగర్,బిపి, సాధారణ వ్యాధులకు సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.వ్యాధి గ్రస్తులకు ట్రస్టు ద్వారా నెలకు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ప్రతినెల రెండవ ఆదివారం ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జెవిఆర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యు.ఉమేష్ బాబు, ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లికి ఘన స్వాగతం

నర్సాపురం,నవంబర్ 11 (వార్తాప్రభ) : మాజీ మంత్రి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడికి నరసాపురం ప్రజలు ఘన స్వాగతం పలికారు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా పదవి స్వీకరించి మొట్టమొదటిసారిగా నరసాపురం విచ్చేసిన కొత్తపల్లి సుబ్బారాయుడికి అభిమానులు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు వీర మహిళలు ఘనస్వాగతం పలికారు. నరసాపురం ఇరిగేషన్ గెస్ట్ హౌస్ నుండి మొదలైన ర్యాలీలో దారి పొడవునా సుబ్బారాయుడికి అభిమానులు మంగళ హారతులు పూల వర్షం కురిపించారు .నరసాపురం అంబేద్కర్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన భారీ గజమాలను సుబ్బారాయుడు కు అలంకరించి అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా భారీ బాణసంచాతో స్వాగతం పలికారు ఇరిగేషన్ గెస్ట్ హౌస్ నుండి బయలుదేరిన ర్యాలీ నరసాపురం మెయిన్ రోడ్ మీదుగా సుబ్బారాయుడు స్వగృహం వరకు భారీగా జన సందోహం మధ్య సాగింది. ఈ ర్యాలీలో జనసేన టిడిపి బిజెపి కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సుబ్బారాయుడుకు అభినందనలు తెలిపారు.

పదికాలాలు నిలిచేలా కోర్టు భవనాల నిర్మాణం జరగాలి

(మొదటిపేజీ తరువాయి)

సమయానికి పూర్తి కావాలంటే నిర్మాణ సంస్థతో పాటు బార్ అసోసియేషన్ కూడా బాధ్యత తీసుకోవలసి వుందన్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యతగా జరిగేలా యువ న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. భవనం నిర్మించాక తగిన విధంగా నిర్వహిస్తేనే ఇది పది కాలాల పాటు నిలుస్తుందన్నారు. తన తండ్రి, తాతలకు విజయనగరం తో సంబంధ వుందని, తాను యీ మట్టి నుంచి వచ్చినవాడినని పేర్కొన్నారు. చీమలపాటి రవితోపాటు ఆయన తండ్రి, సీనియర్ న్యాయవాది శ్రీరామమూర్తిని కూడా కలసి సత్కరించారు. యువ న్యాయవాదులకు నూతన కోర్టు భవనం ఒక దేవాలయం, విద్యాలయం వంటిదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య అన్నారు. యువ న్యాయవాదులంతా తమ వృత్తిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. సీనియర్ సభ్యుల విజయగాథలు తెలుసుకొంటూ విజయపథంలోకి వెళ్లాలన్నారు. రాష్ట్రానికి న్యాయాధికారులను అందించడంలో యీ జిల్లా ముందువరసలో వుందని పేర్కొన్నారు. న్యాయవాదులు సమిష్టిగా బాధ్యత తీసుకొని భవనం నిర్వహణపై శ్రద్ధ తీసుకుంటే భవనం జీవితకాలం పెరుగుతుందన్నారు. కొన్ని వందల కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న యీ భవనాన్ని పరిరక్షించుకొనే బాధ్యత న్యాయవాదులపైనే వుంటుందని జస్టిస్ కె.మన్మధరావు చెప్పారు. జిల్లా కోర్టుకు చెందిన సీనియర్ న్యాయవాది, సాహిత్యవేత్త ఎస్.ఎస్.ఎస్.ఎస్.రాజు తాను రచించిన దేవునితో కాసేపు పుస్తకాన్ని చదివానని పేర్కొంటూ అదో గొప్ప పుస్తకంగా అభివర్ణించారు. ఈ పుస్తకంలో పేర్కొన్న అంశాలను ప్రస్తావిస్తూ ఆచార్య దేవోభవ, అతిథి దేవోభవ, మాతృదేవోభవతోపాటు ప్రకృతి దేవోభవ అనేది కూడా చేర్చుకోవాలన్నారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేందుకు తన వంతుగా కృషిచేస్తానని చెప్పారు. న్యాయమూర్తులను గౌరవించడంలో, న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటంలో యీ జిల్లా ఎప్పుడూ ముందంజలోనే నిలుస్తోందని జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. మర్యాదలు, మన్ననలు, చక్కటి సంబంధ బాంధవ్యాలు నిర్వహించడంలో యీ జిల్లా వాసుల ప్రత్యేకత అని చెప్పారు. బార్ అసోసియేషన్ లో వున్న ఐక్యత, పట్టుదల, సంకల్పం తోనే కొత్త భవనాల మంజూరు సాధ్యమైందని జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ అన్నారు. ప్రస్తుతం జిల్లా కోర్టు నిర్వహిస్తున్న భవనాలను కోర్టు అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చిన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. వ్యవస్థల పట్ల వారికి గల గౌరవానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్జి సాయికళ్యాణ్ చక్రవర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.హరీష్, న్యాయవాది కె.వి.ఎన్.తమ్మన్నశెట్టి తదితరులు కూడా మాట్లాడారు. జిల్లా కోర్టు నూతన భవనాల నిర్మాణం త్వరగా పూర్తిచేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున తమ వంతు సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా విజయనగరం జిల్లా విశిష్టతలు, ఇక్కడి ప్రముఖులతో కూడిన స్వల్ప నిడివి గల చిత్రాన్ని ప్రదర్శించారు. జిల్లా కోర్టు భవన నిర్మాణ విశేషాలతో కూడిన మరో చిత్రాన్ని కూడా ఈ సందర్భంగా ప్రదర్శించారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి..

● ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుధారాణి ● ఘనంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే వేడుకలు..

● విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపోటీలు.. ● లీగల్ సెల్ పై అవగాహన కల్గిస్తూ ర్యాలీ నిర్వహణ..

గుడివాడ ,నవంబర్ 11 (వార్తాప్రభ) : పెరుగుతున్న నేరాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలనీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎం. సుధారాణీ గారు పేర్కొన్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా.. మండల న్యాయసేవాధికార కమిటీ, గుడివాడ వారిచే స్థానిక లింగవలరం రోడ్‌లో గల ప్రభుత్వ బాలికల సాంఘీక సంక్షేమ వసతి గృహాం నందు న్యాయ సేవాదినోత్సవం ఉత్సవాలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుధారాణి గారి చేత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుధారాణి గారు మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి న్యాయం అందాలని, అలా అందించడంలో మండల న్యాయ సేవాధికార కమిటీ, గుడివాడ ఎప్పుడు ముందు ఉంటుందని, పిల్లలకు ఏమైనా సమస్యలు ఉంటే ఎన్‌టిఎల్‌సీఏ టోల్‌ఫ్రీ నెం : 15100 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా ఏ.జీ.కె., మున్సిపల్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక హక్కులు మరియు విధులు మీద వ్యాస రచన పోటీలు.. అలాగే హాస్టల్ విద్యార్థినీలకు అదే అంశం మీద వ్యాసరచన పోటీలు మరియు హాస్టల్ విద్యార్థినులకు బాల కార్మికులు అనే అంశం మీద వక్తృత్వ పోటీలు నిర్వహించి ఇందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అజయ్‌బాబు, వన్ టౌన్ ఎస్.ఐ గౌతమ్ కుమార్, మరియు లోక్ అదాలత్ పానెల్ లాయర్లు రఫీ, బాలకృష్ణ, కుటుంబరావు, శివరామకృష్ణ, సౌదమణి, విమలాదేవి, పారాలీగల్ వాలంటీర్లు మరియు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

తిరువూరు,నవంబర్ 11 (వార్తాప్రభ) : శివాలయాలకు పోటెత్తిన భక్తులు తిరువూరు బోలా శంకరుడు ,గరలాకంఠుడు, ముల్లోకాలను పాలించే పరమ శివునికి ఎంతో ఇష్టమైన కార్తీక మాసం సందర్భంగా ముఖ్యంగా కార్తిక సోమవారం కావటంతో శివాలయాల్లో కార్తీక మాసం శోభ సత్కరించుకుంది. శివాలయం ఆవరణలో శివలింగ రూపంలో దీపాలతో వెలిగించిన మహిళలు ఆలయంలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు మహిళలు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, స్వామివారి ఆశీర్వచనాలు ,అందించిన ఆలయ అర్చకులు.

ఘనంగా లక్ష్మీపురం పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

తిరువూరు,నవంబర్ 11 (వార్తాప్రభ) : తిరువూరు.. లక్ష్మీపురం.. యం.పి.యు.పి పాఠశాల, లక్ష్మీపురం లో జాతీయ విద్యా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మొదటి కేంద్ర విద్యా శాఖా మంత్రి గా పని చేసిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు స్వాతంత్ర్య సమరయోధులుగా దేశానికి చేసిన సేవను,మతం ఆధారంగా దేశ విభజనను వ్యతిరేకించిన విధానాన్ని ,10 సంవత్సరాలుగా విద్యాశాఖ మంత్రి గా ఆయన చేసిన కృషిని ఉపాధ్యాయులు వివరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యం.హరికృష్ణ, ఉపాధ్యాయులు ఏ.సుజాతకుమారి, డి.పద్మలత,సి.హెచ్. లక్ష్మీ శ్యామల మరియు విద్యార్థులు పాల్గొన్నారు

విశ్రాంత ఉపాధ్యాయులు తుమ్మల శ్రీనివాసరావు కన్నుమూత..

● అర్బన్ బ్యాంక్ సిఇవో సాయి చౌదరీకి పలువురు పరామర్శ..

గుడివాడ ,నవంబర్ 11 (వార్తాప్రభ) : పురపాలక సంఘం పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు తుమ్మల శ్రీనివాసరావు సోమవారం ఉదయం కన్నుమూశారు. పట్టణానికి చెందిన వివిధ రంగాల ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు దివంగత శ్రీనివాసరావుకు నివాళులర్పించి.. కుటుంబ సభ్యులను మరియు కుమారుడు అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి తుమ్మల సాయి చౌదరిని పలువురు పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునిగా శ్రీనివాసరావు అందించిన సేవలను పలువురు గుర్తుకు తెచ్చుకున్నారు. శ్రీనివాసరావు తన శిష్యరికంలో ఎందరో ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దారు.

మానవతా సంస్థ ఆధ్వర్యంలో కార్డియాల దానం.. : అర్బన్ బ్యాంక్ సీఈవో తుమ్మల సాయిబాబు తండ్రి తుమ్మల శ్రీనివాసరావు సోమవారం ఉదయం మరణించినారు.. వారీ కార్డియాలను ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి దానం చేయుటకు మానవత సంస్థ ట్రెజరర్ గంట చంద్రశేఖర రావు ని సంప్రదించగా.. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి తెలియపరిచిన వెంటనే డాక్టర్లు వచ్చి శ్రీనివాస్ రావు రెండు కార్డియాలను సేకరించినారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మానవతా సంస్థ తరుపున చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, అధ్యక్షులు అన్నపురెడ్డి గోపి రెడ్డి, ట్రెజరర్ చంద్రశేఖర రావు, డైరెక్టర్ కొల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు ధన్యవాదాలు తెలియజేసారు.

రోహిత పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు చీరలు, దుప్పట్లు.. పంపిణీ

గుడివాడ ,నవంబర్ 11 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు -విజయ స్వరూప ల కుమార్తె రోహిత పుట్టినరోజు సందర్భంగా సోమవారం శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శాంతి వృద్ధాశ్రమం మరియు కరుణాపీఠం వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదానం, చీరలు, మరియు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, బొగ్గరపు తిరుపతయ్య, నిర్మల లోరన్స్ (ఏపీ ఎన్జీవో వైస్ ప్రెసిడెంట్ గుడివాడ) గంట ప్రభాకర్ (లాయర్), గంట విన్సెంట్, తలకాల వినోద్, వలపర్ల శుక్రుడ్, కంతేటి హరిబాబు, జాజుల మునీంద్ర, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషకు మణిమకుటం సి పి బ్రౌన్

గుడివాడ ,నవంబర్ 11 (వార్తాప్రభ) : పుట్టుకతో ఆంగ్లేయుడు అయినప్పటికీ కొలువు రీత్యా ఆంధ్రప్రదేశ్ కు విచ్చేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ కడప జిల్లాలో అధికారిగా పనిచేస్తూ తెలుగు భాషను సుసంపన్నం చేసేందుకు ఆయన పడిన తపన శ్లాఘనీయమని విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు వంగిపురపు వీరరాఘవాచారి పేర్కొన్నారు. తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో స్థానిక తెలుగు సారస్వత గ్రంథాలయంలో ఆంధ్ర భాషోద్ధారకుడు సి పి బ్రౌన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాఘవాచారి, కోగంటి చెన్ను గాంధీబాబు లు మాట్లాడుతూ తెలుగు వాడు కానప్పటికీ తెలుగు భాష అభివృద్ధికి బ్రౌన్ గట్టి పునాదులు వేశారనడం అతిశయోక్తి కాదు అన్నారు. వేమన పద్యాలను ఆంగ్ల భాషలోనికి తర్జుమా చేయడమే కాకుండా తెలుగు భాషను రూపొందించిన నిఘంటువు ఆయనను ప్రతి తెలుగు వాని హృదయంలో చిరస్మరణీయంగా చేశాయన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నంనకు చెందిన ప్రముఖ కవి అప్పినేడు పోతురాజుకు కీ.శే సి పి బ్రౌన్ సాహితీ స్ఫూర్తి పురస్కారం-2024 ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి సమన్వయ కర్త డి ఆర్ బి ప్రసాద్, తెలుగు ఉపాధ్యాయుడు మోకా మాధవరావు ఎన్జీజీవో నాయకులు షేక్ ఫరీద్ భాషా, పెదపారుపూడి మండల ఈఓపీఆర్డి వంగా శ్రీనివాస్, సాహితీ వేత్తలు గొల్లేరు శ్రీనివాస్, దుగ్గిరాల ఆనంద్ మోహన్ బోస్, అవిర్నేని వెంకటేశ్వరరావు, చోడవరపు రూప, నూలు సాంబశివరావు, డా॥ వంగిపురపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ తనిఖీలు చేసిన కమీషనర్ శ్రీనివాసరావు..

గుడివాడ ,నవంబర్ 11 (వార్తాప్రభ) : పురపాలక సంఘ ప్రజారోగ్యశాఖలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు లు పట్టణం లోని వివిధ ప్రాంతములను తనిఖీచేశారు. సోమవారం ఉదయం నెహ్రూ చౌక్ సెంటర్, రాజేంద్రనగర్, ఏలూరు రోడ్డు, కోతిబొమ్మ సెంటర్, బంటుమిల్లి రోడ్, విజయవాడ రోడ్, బైపాస్ రోడ్, ఆర్.టి.సి బస్టాండ్ రోడ్, రైల్వే స్టేషన్ రోడ్డు మరియు శ్రీనివాస సెంటర్ మొదలగు ఏరియాలలో శానిటేషన్ వెహికల్స్ తో చెత్త చెదారమును తొలగించి సున్నము మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. మధ్యాహ్నం 2,11,16,20,30,33 మరియు 34వ వార్డుల నందు గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి డ్రైన్స్ క్లీనింగ్, పిచ్చిమొక్కలు, కాలువ పోగులను తొలగించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ శానిటరీ మేస్త్రీలు మరియు శానిటరీ సూపర్వైజర్లు కూడా పాల్గొన్నారు. అలాగే అన్ని ప్రధాన రహదారులలో ఉదయం బ్రషింగ్.. ప్రతి రోజు రాత్రి 3 వార్డులలో ఫాగింగ్ చేయించుట జరుగుచున్నదని.. పట్టణ ప్రజలు వారి ఇంటి నుండి వచ్చే చెత్తను తడి మరియు పొడిగా విభజించి మున్సిపల్ వాహనములకు అందించి పర్యావరణమును కాపాడవలసినదిగా కమీషనర్ శ్రీనివాసరావు కోరారు.

గుడివాడ జాబ్ మేళా లో "8" మంది ఎంపిక..

గుడివాడ ,నవంబర్ 11 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (స్కూఆాణజ), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్ మరియు ప్రభుత్వ I.T.I కళాశాల, గుడివాడ సంయుక్త అధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను సోమవారం గుడివాడ లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించినట్లు జిల్లా వొకేషనల్ ఉపాధి కల్పన అధికారి సత్య బ్రహ్మం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎతీ పి.నరేష్ కుమార్ మరియు గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి సంయుక్తంగా తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి మాట్లాడుతూ, ఉద్యోగం చిన్నదా, పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది అని తెలిపారు. ఈ జాబ్ మేళా లో పేటీఎం మరియు కురాకు ఫైనాన్షియల్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారని వారు తెలిపారు. మొత్తంగా 16 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 8 మంది ఎంపికయ్యారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, స్థానిక కళాశాల టిపిఓ జయరాం, ఆనంద వేణుగోపాల్, కళాశాల సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, స్కూఆాణజ సంస్థ సిబ్బంది ఎన్.నాగాంజనేయులు, పి.శేషు బాబు, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

44 మందిని అప్రెంటీసులుగా ఎంపిక.. : కె.వి.ఆర్ గవర్నమెంట్ ఐ.టి.ఐ., గుడివాడ కృష్ణా జిల్లా ఆవరణలో సోమవారం ఉదయం జరిగిన అప్రెంటీస్ మేళా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో మొత్తం 48 మంది హాజరు కాగా.. 44 మందిని అప్రెంటీసులుగా ఎంపిక చేయడం జరిగిందని ఆమె ప్రకటనలో తెలియజేశారు.

ఘనంగా విశ్వబ్రాహ్మణుల సమావేశం..

గుడివాడ ,నవంబర్ 11 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవాసంఘం కృష్ణాజిల్లా శాఖ మొదటి సమావేశం స్థానిక శ్రీనివాస మహల్ సెంటర్‌లోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అధ్యక్షులు చింతలూరి సత్యనా రాయణ ఆధ్వర్యాన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎజెండా లోని పలు అంశాలను చర్చించి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు వరదా వెంకటేశ్వరరావు, డా॥ పుల్లేటికుర్తి శ్రీనుబాబు, చిట్టూరి కిరణ్‌కుమార్, మండపాక ప్రకాష్, ముంతా వెంకటేశ్వరరావు, అరసవల్లి నాగాచారి, వల్లభాపురపు కృష్ణకిషోర్, కవులూరి కృష్ణవరప్రసాద్, వంగిపురపు నవీన్‌కుమార్, సుధాకార్, విశ్వబ్రాహ్మణ సంఘ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా విధానంలో నూతన ఒరవడి సృష్టించారు-డా.కె.అప్పారావు

మైలవరం,నవంబర్ 11 (వార్తాప్రభ) : మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా విధానంలో నూతన ఒరవడి సృష్టించారని స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కళాశాల యన్.యస్ యస్. యానిట్ ఆధ్వర్యంలో భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం వేడుక లు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడు తూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు నవంబరు 11 ను జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారని ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు తెలిపారు. అబుల్ కలాం ఆజాద్ నిర్ణయాల వల్ల అక్షరాస్యత బాగా పెరిగిందని, ప్రతి ఒక్క విద్యార్థి విద్యా, వినయంతో పాటు మంచి నడవడికను అలవర్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఆయన రూపొందించిన విద్యావిధానం దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడిందని తెలిపారు.ఇంగ్లీష్, హిందీ, పార్షి, రబ్బీ, ఉర్దూ వంటి అనేక భాషాల్లో పాండిత్యం పొంది బహుభాషా కొవిదుడి గా కీర్తి పొందారని అన్నారు.కళాశాల యన్ .యస్ .యస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ ప్రసంగిస్తూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానా న్ని సంపాదించారని ,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి నిరక్ష రాస్యతను సమూలంగా నిర్మూలించా లని,విద్యా వికాసానికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి,డీన్ అకాడమిక్స్ డా.ఎం శ్రీనివాసరావు,ప్రోగ్రాం ఇంచార్జ్ అధికారి ఎల్.నరేంద్ర పాల్గొన్నారు.

ఎల్ సీ గుడివాడ ప్రగతి వారి కార్తీక వన సమారాధన..

గుడివాడ ,నవంబర్ 11 (వార్తాప్రభ) : లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో ధనియాల పేట లోని ప్రణవాశ్రమం లో ఉదయం 8:30 కు గోపూజతో మొదలైన కార్తీక వన సమారాధన కార్యక్రమము సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. మధ్యాహ్నం 12 గంటలకు సభా కార్యక్రమం అధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి జి ఏ టీ వైస్ చైర్మన్ సిహెచ్. శ్రీనివాసరెడ్డి, ఆర్ సీ ఉపద్రష్ట రాంబాబు, జడ్.సీ, వి. కృష్ణ కిషోర్, ఏరియా రిప్రజెంటేటివ్ వై.వి కృష్ణారావు, మరియు స్వామీజీ స్తయుర్యానంద సరస్వతీల ప్రసంగాల పిదప.. వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. తదుపరి భోజన కార్యక్రమాలు ప్రారంభించిన తదుపరి స్త్రీలకు పిల్లలకు మ్యూజికల్ చైర్స్, లెమన్ విత్ స్పూన్, హౌసి మొదలగు ఆటల పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులను అందజేశారు. చివరగా హాస్టల్ విద్యార్థులు మరియు క్లబ్ సభ్యులు ఉల్లాసంగా డాన్సులు వేసి ఉత్సాహ పరిచారు. ఈ కార్తీక వన సమారాధన ఎంతో ఉల్లాసంగా క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు మరియు శ్రేయోభిలాషులు సుమారు వందమంది హాజరవ్వగా అత్యంత అద్భుతంగా సాయంత్రం నాలుగు గంటల వరకు సాగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ పేరుపేరునా అధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఎల్ సీ గుడివాడ ప్రగతి వారీ చే షుగర్ పరీక్షలు.. : ఈరోజు లయన్స్ క్లబ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో స్పెక్ట్రమ్ డాక్టర్స్ డయాగ్నస్టిక్స్ గుడివాడ వారి సహకారంతో ఉదయం ఆరు గంటల నుండి 10 గంటల వరకు ఎన్టీఆర్ స్టేడియం షాప్ నెంబర్ 16, 17 వద్ద వాకర్స్ మరియు గుడివాడ ప్రజలకు సుమారు 50 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో అధ్యక్షులు నల్లూరి శేషగిరిరావు, ఆర్ సీ ఉపద్రక్ష రాంబాబు, మహంకాళి వీర శేఖర్, పామర్తి కేశవరావు మరియు ప్రసాద్ గార్లు మరియు స్పెక్ట్రమ్ ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం

కాకినాడ,నవంబర్ 11 (వార్తాప్రభ) : కూటమి బలపరిచిన తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జీవితాంతం రుణపడి ఉంటాననిఅన్నారు.సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, పట్టభద్రుల ఓటరు నమోదుకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రాడ్యుయేట్స్ అందరికి అవగాహన కల్పించి నమోదు ప్రక్రియ వేగవంతముగా చేస్తున్నాము అని నేటి వరుకు 2,60,000 వేల ఓట్లు నమోదు అయ్యాయని చెప్పారు.ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా భావించి పని చెయ్యాలి అని నమోదు ప్రక్రియ అనుకున్న లక్ష్యానికి చేరువులో ఉందని అభినందించింది. త్వరితగతిన అనుకున్న లక్ష్యం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.ఈ సందర్భంగా పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఇంచార్జి మంత్రులకు, మంత్రులకు ఎంపీలు, ఎమ్మెల్యే , ఇంచార్జిలతో పాటు నేతలు,కార్యకర్తలు,నాయకులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాపులపాడు శివాలయం కు 25,000 వేల రూపాయలు విరాళం అందించిన లయన్ ఈలప్రోలు

హనుమాన్ జంక్షన్, నవంబర్ 11 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ లో ఈ నెల 20 వ తేదీన ప్రతిష్టించనున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ శ్రీశైల మల్లికార్జున దేవాలయం కు హనుమాన్ జంక్షన్ కు చెందిన లయన్ ఈలప్రోలు చంద్ర శేఖరరావు, వెంకట నాగ లక్ష్మీ ఝాన్సీ దంపతులు సోమవారం ఉదయం నిర్వాహకులు కొల్లి వెంకట్రావ్ కు 25,000 వేల రూపాయల చేక్ ను అందజేశారు. తాను గతంలో స్మశాన వాటిక అభివృద్ధికి 50,000 వేల రూపాయల పైగా అందించామని శివాలయం కు మరింత అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్ నందిగం స్వామి, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188